# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

5.10.2025
ఆదివారం Sunday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 107

పేజీలు : 12
Pages : 12

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

- స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు
- సుప్రీంలో వంగా గోపాల్ రెడ్డి పిటిషన్
- సోమవారం విచారించనున్న కోర్టు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** తెలంగాణలోని బీసీ రిజర్వేషన్ల పంచాయితీ సుప్రీంకోర్టు గడప తొక్కింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోకు వ్యతిరేకంగా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో వంగా గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయడం చట్ట విరుద్ధమని గోపాల్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 6వ తేదీకి వాయిదా వేసింది. ఇక ప్రతివాదులుగా తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని చేర్చాడు.

మిగతా 4 లో

## త్వరలో స్థానిక ఎన్నికలు

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం

02

స్థానిక ఎన్నికలను తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు ఎన్నికల సమాచారం, ఫిర్యాదులు, సంబంధిత అంశాలపై వివరాల కోసం 9240021456కు ఫోన్ చేసి సంప్రదించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.

## మాజీ మంత్రికి వీడ్కోలు



02

- అధికారిక లాంఛనాలతో దామోదర్‌రెడ్డి అంత్యక్రియలు
- పార్థివదేహానికి మంత్రి వెంకట్ రెడ్డి నివాళులు
- అంతిమయాత్రలో పలువురు ప్రముఖులు హాజరు

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తన వ్యవసాయ క్షేత్రంలో శనివారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల ప్రాంతంలో అధికారిక లాంఛనాలతో ముగిశాయి. అంతకుముందు నియోజకవర్గంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన అర్చకులు కుమారుడు సర్వోత్తమ రెడ్డి చేత దామోదర్ రెడ్డికి తులసి తీర్థం, మంత్రోపదేశం చేయించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

## కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

3600 కోట్ల భూమి స్వాధీనం

హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్ల తొలగింపు

02





## రేపటి నుంచి హౌసింగ్ బోర్డు భూముల విక్రయాలు

- చింతల్, కేపీహెచ్‌బీ, రావిర్యాల భూములు, ప్లాట్లను బహిరంగ, ఈ-వేలం

02



## అమెరికాలో కాల్పులు

- హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి
- సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. హరీష్ రావు పరామర్శ



02

## నగరంలో వర్షం

- వచ్చేనాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

02





## స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేల విచారణ

- విచారణకు హాజరైన గూడెం, బండ్ల
- స్పీకర్ ముందు వాదనలు వినిపించిన ఎమ్మెల్యేలు

03




## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ

03

## ఆర్టీసీ షాక్

సిటీ బస్సుల్లో ఛార్జీల పెంపు

సోమవారం నుంచి అమల్లోకి ఛార్జీలు

03



టీజీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు పేర్కొంది.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరో సారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలి కేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. ఆయుధాలు వదిలేస్తే స్వాగతిస్తామని అమిత్‌షా అన్నారు.



04

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్‌పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

## ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

- శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం
- కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ
- బీహార్‌లో ప్రారంభించిన సీఎం నితీశ్

04

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని సూచించారు.





# అమెరికాలో కాల్పులు

## హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి

## సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. హరీష్ రావు పరామర్శ

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## లండన్‌లో గుండెపోటుతో యువకుడు మృతి

**జగిత్యాల, అక్టోబర్ 4:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్‌రెడ్డి(26) లండన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన రెండు సంవత్సరాల క్రితం పీజీ చేసేందుకు లండన్ వెళ్లి ఇటీవలే పూర్తి చేశారు. వర్క్ వీసా కూడా వచ్చింది. మహేందర్ తండ్రి రమేశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడి మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

# త్వరలో స్థానిక ఎన్నికలు

## రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్4 :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు ఎన్నికల సమాచారం, ఫిర్యాదులు, సంబంధిత అంశాలపై వివరాల కోసం 9240021456 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. కాగా, రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించనుంది. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలు, 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటిస్తారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల స్పష్టం చేసింది.

# మాజీ మంత్రికి వీడ్కోలు



**తుంగతుర్తి, అక్టోబర్ 4 :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అం త్యక్రియలు అధికారిక లాంఛనాలతో శనివారం నిర్వహించారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తన వ్యవసాయక్షేత్రంలో దామోదర్ రెడ్డి అంత్యక్రి యలు జరిపించారు. సూ ర్యాపేట నుంచి తుంగతు ర్తికి దామోదర్ రెడ్డి పార్ధీవదేహన్ని శుక్రవారం రాత్రి తరలించారు. ప్రజల సందర్శనార్ధం శనివారం ఉదయం వరకు అక్కడే ఉంచారు. దామోదర్ రెడ్డి అంత్యక్రియల్లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. పీసీసీ చీఫ్ బీ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్. పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బాలునాయక్,మాజీ ఎమ్మెల్యేలు భిక్షమయ్య గౌడ్, గాదరి కిశోర్ సహా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దామోదర్ రెడ్డిని కన్నీటి వీడ్కోలు పలికారు. పార్టీకి, ప్రజలకు అంకితభావంతో సేవలందించిన దామోదర్ రెడ్డి గారిమరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం ఆయన తాపత్రయ పడిన తీరు,విలువలతో కూడిన రాజకీయం చేసిన ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం అన్నారు. 5సార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రజల మనసు గెలుచుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని,ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# రేపటి నుంచి హౌసింగ్ బోర్డు భూముల విక్రయాలు

## చింతల్, కేపీహెచ్‌బీ, రావిర్యాల భూములు, ప్లాట్లను బహిరంగ, ఈ-వేలం



**హైదరాబాద్, అక్టోబర్ 4 :** గ్రేటర్ హైదరాబాద్ పరిధితో సహా పలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న భూములను, ఖాళీ ప్లాట్లను రేపటి నుంచి (అక్టోబరు 6, సోమవారం) వివిధ రకాల వేలం పాటల ద్వారా విక్రయించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు సిద్ధమైంది. సోమవారం నగరంలోని చింతల్, నిజాంపేట, బాచుపల్లి ప్రాంతంలో ఉన్న 22 రెసిడెన్షియల్ ప్లాట్లు, ఫ్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గత నెల 15న జారీ చేశారు. చింతల్ ప్రాంతంలో 18 ఎంఐజీ, హెచ్‌ఐజీ ప్లాట్లు, నిజాం పేట బాచుపల్లిలో 4 ఫ్లాట్లును బహిరంగ వేలం వేయనున్నారు. ఇటీవల కేపీహెచ్‌బీ ప్రాంతంలో హౌసింగ్ బోర్డు పలు దఫాలుగా నిర్వహించిన భూముల విక్రయాల్లో ఎకరా భూమి సుమారు రూ.70 కోట్లకు ఈ-వేలం ద్వారా విక్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేపీహెచ్‌బీ కాలనీలో నాలుగు కమర్షియల్ ప్లాట్లను అక్టోబర్ 7, 8 వ తేదీల్లో ఈ-వేలం ప్రక్రియ ద్వారా విక్రయించనున్నారు. ఫేజ్ 1, ఫేజ్2 పరిధిలో ఉన్న 6549 చదరపు గజాలతో పాటు, 2420 చ.గజాలు, 2397 చ.గజాలు, 726చ. గజాల విస్తీర్ణంలోని ప్లాట్లకు మంగళవారం ఈ-వేలం నిర్వహిస్తున్నారు. అలాగే నాంపల్లి ప్రాంతంలోని 1148 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్‌ను 8న ఈ-వేలం ద్వారానే విక్రయిస్తున్నామని హౌసింగ్ బోర్డు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 9, 10 వ తేదీల్లో చింతల్ లోని 10,890 చదరపు గజాల కమర్షియల్ భూమి, మహేశ్వరం మండలంలోని రావిర్యాల ప్రాంతంలోని 13,503 చ.గ.లు, 5,953.20 చ.గ.లు, 3,630 చ.గజాల విస్తీర్ణంలోని భూములను కూడా ఈ-వేలం ద్వారా విక్రయించనున్నారు. వచ్చే పది రోజుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని హౌసింగ్ బోర్డు ప్లాట్ల విక్రయానికి కూడా నోటిఫికేషన్ ఇచ్చారు. వీటిలో సంగారెడ్డి-సదాశివపేటలోని ప్లాట్లు, జోగులాంబ గద్వాల, నిజామాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన భూములున్నాయి. ఇందుకు సంబంధించి కొద్దిరోజుల క్రితమే వివిధ రకాల నోటిఫికేషన్లను విడుదల చేసినట్లు హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.



# నగరంలో మరోమారు వర్షం

## వచ్చేనాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు • హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్4:** హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భష్త్రపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేల విచారణ

## విచారణకు హాజరైన గూడెం, బండ్ల

## స్పీకర్ ముందు వాదనలు వినిపించిన ఎమ్మెల్యేలు





**హైదరాబాద్,అక్టోబర్ 4:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో శనివారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరఫున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు శనివారంనాటి విచారణకు హాజరయ్యారు. బీఆర్‌ఎస్‌లో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీకోర్టును బీఆర్‌ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేల విచారణలు ముగిసిన అనంతరం స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

## 3600 కోట్ల భూమి స్వాధీనం

## హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్ల తొలగింపు



**హైదరాబాద్, అక్టోబర్ 4:** భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించండం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్‌లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 5 అక్టోబర్ 2025 కరీంనగర్


# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విజయం ఖాయం

● మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, అక్టోబరు 4:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయమని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అధికార కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రూ. 2.16 లక్షలతో సీసీ రోడ్లకు, కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన చేశామని తెలిపారు. రూ. 54 లక్షలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. దీని పక్కన ఉన్న స్థలంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రేపటి నుంచి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్, పిల్లల గేమ్స్ ఆడుకోవడానికి, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్లు అడగాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మాత్రమే ప్రజలు పట్టం కడతారని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్‌ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పొన్నం కంటే సీనియర్..

**విరుచుకుపడ్డ అంజన్ కుమార్ యాదవ్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. టికెట్ కోసం ప్రయత్నిస్తున్న సీనియర్ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్.. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సీరియస్ అయ్యారు. పొన్నం ప్రభాకర్ కంటే నేనే సీనియర్ అని ఆయనకు అంజన్ కుమార్ యాదవ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ టికెట్ హైకమాండ్ నిర్ణయిస్తుంది.. పొన్నం ప్రభాకర్ కాదు అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్‌లో ఒకే కుటుంబంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎంతో మంది ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన భార్య పద్మావతి, కోమటిరెడ్డి బ్రదర్స్, మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, ఆయన అన్న మల్లు రవి ఎంపీ, వివేక్ మంత్రి, ఆయన కొడుకు ఎంపీ, ఆయన అన్న ఎమ్మెల్యే.. ఇలా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు.. నా కొడుకు ఎంపీ అయితే, నాకు ఎమ్మెల్యే టికెట్ ఎందుకు ఇవ్వరు? అని కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ నిలదీశారు. ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో తనకే టికెట్ వస్తుందని అంజన్ కుమార్ యాదవ్ ముమ్మరంగా ప్రచారం చేసుకుంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా అంజన్ కుమార్ కటౌట్లను ఏర్పాటు చేశారు. ఆయన అనుచరులు ఇంటింటికి తిరిగి అభ్యర్థి అంజన్ కుమార్ యాదవే అని ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.

# మోటర్ స్పోర్ట్స్ కాంపిటేషన్‌ను ప్రారంభించనున్న కేటీఆర్

**హైదరాబాద్/కోయంబత్తూరు, అక్టోబర్3 :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరో జాతీయ స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అక్టోబర్ 11న కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టిట్యూషన్స్‌లో జరగనున్న 10వ ఎఫ్‌ఎంఏఈ(ఫ్రటెర్నిటీ ఆఫ్‌మెకానికల్‌అండ్‌ఆటోమోటివ్ ఇంజినీరింగ్)నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ కాంపిటీషన్ 2025 ప్రారంభోత్సవానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఫ్రాటర్నిటీ ఆఫ్ మెకానికల్ అండ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలో దేశవ్యాప్తంగా 101 కాలేజీల నుంచి 70కి పైగా విద్యార్థి బృందాలు, మొత్తం 1300 మందికి పైగా యువ ఇంజనీర్లు పాల్గొననున్నారు. విద్యార్థులు తమ స్వయంగా రూపొందించిన వాహనాలు, వినూత్న ఆవిష్కరణలను ఈ వేదికపై ప్రదర్శిస్తారు. ఈ ప్రాజెక్టులను అంతర్జాతీయ స్థాయిలోని అగ్రగామి ఆటోమోటివ్ కంపెనీలకు చెందిన 25 మంది నిపుణుల జ్యూరీ సభ్యులు మూల్యాంకనం చేయనున్నారు.



**కేటీఆర్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఎఫ్‌ఎంఏఈ**

కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఎఫ్‌ఎంఏఈ సంస్థ ఆయన నాయకత్వాన్ని, మోటార్‌స్పోర్ట్స్ పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రత్యేకంగాప్రశంసించింది. ముఖ్యంగా హైదరాబాద్‌కు ఫార్ములా–ఈ రేసింగ్‌ను తీసుకురావడం ద్వారా తెలంగాణను గ్లోబల్ మోటార్‌స్పోర్ట్ మ్యాప్‌పై నిలబెట్టడంలో కేటీఆర్ పోషించిన పాత్ర అభినందనీయమని కొనియాడింది. సుస్థిరమైన మొబిలిటీ, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ (తయారీ), మరియు ఆవిష్కరణల వ్యవస్థను (ఇన్నోవేషన్ ఎకోసిస్టం) ప్రోత్సహించడంలో ఆయన చూపిన చొరవ దేశవ్యాప్తంగా వేలాది మంది యువ ఇంజనీర్లకు స్ఫూర్తిని ఇచ్చిందని ఎఫ్‌ఎంఏఈ పేర్కొంది. ఈ పోటీ భారత దేశంలోని అత్యున్నత విద్యార్థి–కేంద్రీకృత ఇంజనీరింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటిగా పరిగణించబడుతోంది. ఇది పరిశ్రమ, విద్యా రంగాల మధ్య అంతరాన్ని తగ్గించడంతో పాటు, భవిష్యత్తు ఆటోమోటివ్ టెక్నాలజీలకు భారతదేశాన్ని ఒక కేంద్రంగా నిలబెట్టే లక్ష్యంతో కృషి చేస్తోంది.



## డిప్యూటీ సీఎంను కలిసిన డీజీపీ

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివధర్‌రెడ్డి శనివారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట అడిషనల్‌డీజీపీ ఇంటలిజెన్స్ విజయ్ కుమార్ ఉన్నారు.

## ఆర్టీసీకి దసరా బొనాంజా

**110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్4 :** బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీకి రూ. 110 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ సారి 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని తొలుత నిర్ణయించినప్పటికీ.. ఆశించిన మేర ప్రయాణికులు లేకపోవడంతో 5,300 వరకు మాత్రమే తిప్పినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ఈసారి 50 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో 6300 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ. 114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, కొందరు ప్రైవేటు వాహనాలనూ ఆశ్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తిరుగు ప్రయాణానికి సంబంధించి ఈనెల 5, 6వ తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలని సంస్థ నిర్ణయించింది.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ

**రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు**

**భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**నల్లగొండ,అక్టోబర్4 :** రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం మంత్రి చిట్యాలలో మీడియాతో మాట్లాడుతూ.. 2017– 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. బిఆర్ఎస్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు.

# కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

**నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ**

**హైదరాబాద్,అక్టోబర్4:** డిసెంబర్ 1 నుండి తెలంగాణలో ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నూతన దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. ఇప్పటికే శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 447 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుండి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటివరకు 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వహకులను ఎంపిక చేసుకోవడం కోసం అక్టోబర్ 23న లాటరీ పక్రియ నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ప్రతి దరఖాస్తుదారు రూ. 3 లక్షల డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుంది. ఈ కొత్త దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీ కేటగిరీకి 10 శాతం, ఎస్టీ కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. డీడీలు మరియు చలాన్లను జిల్లా ప్రొహిబిషనర్ / ఎక్సైజ్ అధికారి పేరునే తీయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు, రిజర్వేషన్ల వివరాలు, దరఖాస్తు గైడ్‌లైన్స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

# స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి

**జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ**



**హైదరాబాద్, అక్టోబర్ 4:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

# ప్రయాణికులకు ఆర్టీసీ షాక్

**సిటీ బస్సుల్లో ఛార్జీల పెంపు ● సోమవారం నుంచి అమల్లోకి ఛార్జీలు**




**హైదరాబాద్,అక్టోబర్4:** టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు పేర్కొంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ–ఆర్డినరీ, ఈ–ఎక్స్ ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ–మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీల పెంచుతున్నట్లు చెప్పింది. మొదటి మూడు స్టేజిలకు రూ. 5, 4వ స్టేజి నుంచి రూ. 10 అదనపు ఛార్జీల వసూలు చేయనున్నట్లు సమాచారం. మెట్రో డీలక్స్, ఈ–మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ. 5, రెండో స్టేజీ నుంచి రూ. 10 అదనపు ఛార్జీలు వసూలు చేయనుంది. అయితే.. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. తాజాగా ఛార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ స్పందించింది. ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నామని తేల్చి చెప్పింది. సిటీ బస్సుల్లో మెరుగైన వసతులు కల్పించాలంటే ఛార్జీలు పెంచక తప్పట్లేదు అని వివరించింది. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. సిటీ బస్సుల్లో పెరిగిన ఛార్జీలపై నగరవాసులు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలోని వివరాల ప్రకారం.. టీజీఎస్ఆర్టీసీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ఆర్థిక భారాన్ని మొయలేదు. ప్రభుత్వం, ప్రజల సహకారంతో ఈ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాల వ్యయాన్ని సమకూర్చుకునేందుకు సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీని విధించేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను సెప్టెంబర్ 23న రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో అదనపు ఛార్జీని సంస్థ వసూలు చేయనుంది. హైదరాబాద్ భవిష్యత్ బాగు కోసం వాడకంలోకి తీసుకువస్తోన్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలు ఆదరించాలని, నగర ప్రజా రవాణా ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చబోతున్న ఈ గ్రీన్ జర్నీలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సంస్థ కోరుతోంది. ఈ పర్యావరణహిత కార్యక్రమానికి సహకరించి.. గతంలో మాదిరిగానే ఆర్టీసీ సేవలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తోంది. రాబోయే 2800 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల కోసం 19 డిపోల్లో ఛార్జింగ్ కోసం హెచ్‌టీ కనెక్షన్లను సంస్థ ఏర్పాటు చేయనుంది. అలాగే, ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా హైదరాబాద్ లో ప్రజా రవాణాను మరింతగా విస్తరించేందుకు కొత్తగా 10 డిపోలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే, కొత్తగా 10 ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మౌలిక సదుపాయాలకు రానున్న సంవత్సరంలో రూ. 392 కోట్ల మేర వ్యయమవుతుందని టీజీఎస్ఆర్టీసీ అధికారులు అంచనా వేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
4 కరీంనగర్ ఆదివారం 5 అక్టోబర్ 2025

## సంపాదకీయం



# కరూర్‌లాంటి ఘటనలు ఆపలేమా?

**దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.**

కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

- శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం
- కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ
- బీహార్‌లో ప్రారంభించిన సీఎం నితీశ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత– కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనతో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం–సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాలిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్‌పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



**రాయ్‌పూర్, అక్టోబర్ 4:** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని.. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

- స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు
- సుప్రీంలో వంగా గోపాల్ రెడ్డి పిటిషన్
- సోమవారం విచారించనున్న కోర్టు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం 5 దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి 2దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్‌భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# జంట జలాశయాలకు భారీగా వరదనీరు

### మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి..

**హైదరాబాద్, అక్టోబర్ 4:** ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్‌సాగర్‌కు 300క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్‌నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
5 అక్టోబర్ 2025



# స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుండి పోటీ చేస్తాం




**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 4 :** పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఏర్పడి చేసిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో పేట జిల్లా సిపిఐ కార్య కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు రాష్ట్ర పార్టీల మేరకు అన్ని జిల్లాలో సిపిఐ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆయన తెలిపారు. గత పాలకులు నేటిదాకా ప్రజలను దోచుకున్నదని ప్రజలకు సభలో తెలియ పరుస్తామన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలోకి వచ్చి ఎన్నో వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసాలను చేసిన చరిత్ర ప్రజలకు తెలుసని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేస్తూ అధికారులకు వచ్చినారు కావున గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మరికల్ ధన్వాడ బీటీ రోడ్డు దినమ స్థితిలో ఉన్న ఎంతో మంది జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యేలు ఎంపీలు ఎందరో వాహనాలు నడుపుతూ రాత్రి పగలకుండా పయనిస్తున్నారు. గత ప్రభుత్వం డబల్ రోడ్డును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన నేటికీ నెరవేర్చలేదన్నారు. జిల్లాలోని ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రిని ముప్పై పడకరాల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని చెప్పిన మాట ఏమైందని ఆయన అన్నారు.కావున రాష్ట్రంలో కాంగ్రెస్ సిపిఐ పార్టీలు ఒప్పందాలు చేసుకోవడం గత ఎన్నికల్లో జరిగింది కావున నూతన ప్రభుత్వ ప్రభుత్వాలు సిపిఐ కార్యకర్తలను ఎక్కడ కూడా తెలిసిన దాఖలు లేవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ అన్నారు. కావున దేశంలో మతవాద పార్టీ దేశంలో రాజ్యమేలుతుంది. ప్రజలను మోసగించి ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క స్కీం కూడా తీసుకురాలేదని ఆయన అన్నారు దేశంలో కోటి ఉద్యోగాలు యువకులకు కల్పిస్తామని నేటికీ మాట ఏమైందని మళ్లీ ఎన్నికల్లో ఎన్నికలు రాబోతున్నాయి విచ్చల మాటలను ఒకపక్క కేంద్ర దిగుమతి రైతులకు రావాల్సిన ఏరియా అందక రైతులు ఎన్నో కష్టాలు పడి రాత్రి పగలు పగలు కాపల కాస్తున్నారన్నారు. కావున ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఐ 100 సంవత్సరాలు వారోత్సవాలు జరుపుకోవడం గర్వతగ్గ విషయమని ఆయన అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ప్రతి మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో సిపిఐ కార్యకర్తల పెంచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పి రాము, దళితుల హక్కుల పోరాట సమితి కమిటీ సభ్యులు దేవదాసు, తిరుమలయ్య కొండన్న, ఆశప్ప,పగిడాల వెంకటన్న కురుమన్న మొగులన్న, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 04 :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నిరుపేదలకు వరం... ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు నా ప్రత్యేక అభినందనలు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

# ఎఐఎంఎస్ఆర్‌లో నూతన రీసెర్చ్ ల్యాబ్ ప్రారంభం



**వైద్య పరిశోధనలో ఎఐఎంఎస్ఆర్ కొత్త అడుగు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 4:** అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ చిత్తూరులోని బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో జీనోమిక్స్, ఇన్ఫర్మాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఇది వైద్య పరిశోధనలో ఒక కీలక మైలురాయి అని అధికారులు తెలిపారు. ల్యాబ్‌ను ది అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. ల్యాబ్‌లో అత్యాధునిక పరికరాలు, కంప్యూటర్ సదుపాయాలు, డేటా విశ్లేషణ సాఫ్ట్‌వేర్‌లు ఏర్పాటు చేసి, జీనోమిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్. బయోకెమిస్ట్రీ పరిశోధనలకు మద్దతు అందించనున్నారు ఈ ల్యాబ్ ముఖ్యంగా అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల పరిశోధనకు అనుకూలంగా రూపొందించబడింది. ఇక్కడ విద్యార్థులు హ్యాండ్స్-ఆన్ శిక్షణ, డేటా విశ్లేషణ సెషన్లు, ఇంటర్‌డిసిప్లినరీ ప్రాజెక్టులలో పాల్గొని పరిశోధనాత్మక విద్యను అభ్యసిం చగలుగుతారు.కార్యక్రమంలో ది అపోలో యూనిర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఎఐఎంఎస్ఆర్ డీన్ డా. ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టిన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పి. నరేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ (రీసెర్చ్), బయోకెమిస్ట్రీ విభాగం హెడ్ డా. ఉషా ఎస్. అడిగా సమన్వయం చేశారు. ఫ్యాకల్టీ సభ్యులు, పరిశోధకులు, వైద్యులు, విద్యార్థులు ల్యాబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ కొత్త సౌకర్యం ఎయిమ్సార్ చిత్తూరు పరిశోధన రంగంలో కొత్త దిశను చూపడంతో పాటు, అంతర్జాతీయ స్థాయి వైద్య పరిశోధనలకు దోహదం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

# అంబేద్కర్ విగ్రహ దహనంపై వైసిపి నిరసన

- **చిత్తూరు జిల్లా దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహ దహనంపై భూమన ఆధ్వర్యంలో వైసిపి నిరసన**
- **ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహ దహన ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహ దహనం వంటి దారుణ సంఘటనను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటూ పచ్చ పత్రికల మద్దతుతో తెలుగుదేశం పార్టీ నాయకులు దళిత సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఫైబర్ విగ్రహాన్ని కాంస్య విగ్రహంగా ప్రచారం చేయడం దురుద్దేశపూరితమని ఆయన మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం దళితుల ఆత్మగౌరవంపై దాడి అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలు సమాజంలో అలజడులు సృష్టించే ప్రయత్నమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దళితుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ ఘటనపై ఎంపీ మద్దిల గురుమూర్తి జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయగా, కమిషన్ వేగంగా స్పందించి చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు జారీ చేసి విచారణ నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఇది దళితుల ఆత్మగౌరవ రక్షణకు సానుకూల పరిణామమని ఎంపీ పేర్కొన్నారు.ప్రభుత్వం ఈ ఘటనను నిర్లక్ష్యంగా తీసుకోవడం దురదృష్టకరమని ఎంపీ గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహ దహనం జరిగిన మూడు రోజులు గడిచినా నిందితులను పోలీసులు గుర్తించకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనం కలిగిస్తోందని పేర్కొన్నారు. దళితుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి ఘటనలను సహించబోమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, గంగాధర నెల్లూరు సమన్వయకర్త కృపాలక్ష్మి, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప, చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో మంచినీటి సౌకర్యం కల్పించాలి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 4 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేయాలని దళిత సంఘం నాయకుడు తిమ్మప్ప ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేక మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. నీటిని డ్రమ్ముల ద్వారా బయట నుంచి తెప్పించుకొని మరుగుదొడ్లను కొనసాగిస్తున్న ఇబ్బందులకు గురవ ుతున్నామన్నారు. పలుసార్లు గ్రామపంచాయతీ అధికారులకు మండల అధికారులకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఆర్టీసీ బస్టాండ్ లో మంచినీటి సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారని ఆయన సూచించారు. ప్రజల సౌకర్యాలను గుర్తించి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో బోరు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పేట ఆర్టీసీ అధికారులు స్పందించి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో బోరు చేయించాలని ఆయన కోరారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తాం

**నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు**
**కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 4 :** నారాయణపేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గంలోని,కృష్ణా మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శనివారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావాదుల లిస్టును కృష్ణా మండల అధ్యక్షులైన రాజప్ప గారికి నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి గారు అందచేయడం జరిగింది.అలాగే రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన నాయకులకు ఎక్కువ అవకాశాలున్నాయని కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి చెప్పడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ కృష్ణా మండల కేంద్రంలో ఉన్న జడ్పీటీసీ & ఎంపీటీసీలు కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ మంత్రిని కలిసిన మైనంపల్లి హన్మంత్ రావు

**బొంగునూరి కిషోర్ రెడ్డి**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్,అక్టోబర్ 04 :** దసరా పర్వదినం సందర్భంగా శనివారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దసరా నవరాత్రి వేడుకల సందర్భంలో దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని కోరుకున్నారు.ఈ సమావేశం సౌహార్దపూర్వకంగా, పండుగ వాతావరణంలో జరిగింది.









# గర్వంతో 'పులకించిన కోరుట్ల'!

## 'ఆర్ఎస్ఎస్' శతజయంతి పదసంచలన్ మహోత్సవం



జాతి గర్వంతో అప్రతిహతంగా అడుగులు వేసిన స్వయంసేవకులు

పూల వర్షంతో ఘనంగా స్వాగతం

**నేటి సాక్షి కోరుట్ల (రాధారపు నర్సయ్య):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణం శనివారం ఒక గొప్ప చారిత్రక ఘట్టానికి వేదికైంది. ఈ సందర్భంగా నిర్వహించిన 'పదసంచలన్ మహోత్సవం' చూస్తే పట్టణం మొత్తమంతా జాతీయత జ్వాలతో నిండిపోయినట్టే అనిపించింది. దాదాపు రెండు వేల మంది స్వయంసేవకులు పూర్ణ గణవేష్ ధరించి, ఒకే లయలో అడుగులు వేసి పట్టణ వీధులను కంపింపజేశారు. గంభీర నినాదాలు, క్రమశిక్షణతో సాగిన ఆ గర్వయాత్రను చూసిన ప్రజలు ఉత్సాహంతో పూల వర్షం కురిపించారు.

### పట్టణ వీధులలో జాతి గర్వయాత్ర

ఉదయం జూనియర్ కళాశాల దగ్గర 'దుర్గా దేవాలయం' వద్ద నుండి ప్రారంభమైన పదసంచలన్, నంది చౌక్, బస్‌స్టాండ్, కార్గిల్ చౌక్ మీదుగా గాంధీ రోడ్ .. వెంకటేశ్వర దేవాలయం, శాఖ గ్రంథాలయం వరకు సాగిన ఈ ప్రస్థానం చివరగా తిరిగి కాలేజీ మైదానంలో ముగిసింది. మార్గమంతా స్వయంసేవకులు వేసిన క్రమశిక్షణాత్మక అడుగులు, గర్జించిన నినాదాలు, వాద్య బృందాల గంభీర స్వరాలు ఆ మహోత్సవాన్ని మరింత వైభవోపేతంగా మార్చాయి.

### ప్రజల ఉత్సాహం - పూల వర్షం

ఈ గర్వయాత్రకు స్థానిక ప్రజలు రెండు వైపులా నిలబడి జాతీయ గీతాలు పాడుతూ స్వాగతం పలికారు. పిల్లలు చేతులు ఊపగా, మహిళలు గృహాల నుంచి బయటికి వచ్చి పూలదండలు విసిరారు. వృద్ధులు కూడా 'భారత మాత కి జై' అంటూ నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కొందరు స్వయంసేవకులకు జలాభిషేకం చేస్తూ దారిలో ఆతిథ్య సత్కారం అందించారు.



### క్రమశిక్షణ - స్వయంసేవకుల ముద్ర

ప్రతి స్వయంసేవకుడు వేసిన అడుగు ఒక క్రమశిక్షణకు నిదర్శనమైంది. ఒకే లయలో కదిలిన అడుగులు చూసి అనుకోకుండా అందరి మనసులో గౌరవం పెల్లుబికింది. స్వయంసేవకుల గంభీర నడకలో సత్యం, సాంస్కృతిక విలువలు, దేశభక్తి ఒకే చోట ప్రతిబింబించాయి.

### మహోత్సవం ఇచ్చిన సందేశం

ఈ మహోత్సవం ఒక్కరోజు ప్రదర్శన కాదు, అది దేశభక్తి ప్రతిజ్ఞ. స్వయంసేవకుల ప్రతి అడుగు 'మనమంతా ఒకటే, మన గమ్యం జాతి సేవే' అన్న సందేశాన్ని పంచింది. ఏకత్వమే బలం, క్రమశిక్షణే బలం, సంస్కృతియే గౌరవం అన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రతిధ్వనింపజేసింది.

### సంఘం చరిత్ర - సేవా ప్రస్థానం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం 1925లో డాక్టర్ కేశవ్ బాలిరామ్ హెడ్గేవార్ చేత స్థాపించబడింది. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ సమాజాన్ని చైతన్య పరిచింది. నేటి వరకు 60 వేలకుపైగా శాఖలతో దేశమంతటా విస్తరించి, కోట్లాది మంది స్వచ్ఛంద కార్యకర్తలతో అఖండ భారత్‌కు సేవలు అందిస్తోంది. శతజయంతి సందర్భంగా జరిగే ప్రతి కార్యక్రమం జాతి గర్వాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ క్రమంలో 'ఆర్ఎస్ఎస్'ను తొలుత కోరుట్లకు తీసుకొచ్చింది 'కస్తూరి ఎల్లప్ప'గా సీనియర్లు గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం 'విజయదశమి' రోజునే ప్రారంభించుకున్నట్టు గత జ్ఞాప్తికి తెచ్చుకున్నారు. కోరుట్లలో జరిగిన ఈ పదసంచలన్ ఒక సాధారణ ఊరేగింపు కాదు, అది జాతి గర్వయాత్ర. ప్రతి స్వయంసేవకుడి క్రమశిక్షణాత్మక అడుగులో భారత గర్వం వినిపించింది. ప్రజలు పూల వర్షం కురిపించి మరింత వైభవం చేకూర్చారు. ఈ రోజు కోరుట్ల చరిత్రలోనే కాదు, జాతి చరిత్రలోనూ ఒక అక్షరముద్ర వేసినట్టే నిలిచిపోయింది.

---

# సారూ.. ఇదేనా! మీ 'చెత్త'శుద్ధి.!






- కోరుట్ల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం
- చెత్త కుప్పలతో ప్రజల కష్టాలు
- 20 రోజులుగా పేరుకుపోయిన చెత్త
- దోమలకు ఆవసంగా మారిన వైనం
- ఇంతకూ ఇది 27వ వార్డా..? 28వ వార్డా..? అని వాదన
- కానీ చెత్త మాత్రం ఎత్తని అధికారులు

కోరుట్ల పట్టణంలో చెత్త సమస్యలు తలెత్తి కంపు కొడుతున్నాయి. ఇరవై రోజులుగా చెత్తను ఎత్తకపోవడంతో రోడ్డుమీదే కుప్పలు పేరుకుపోయాయి. ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకుంటున్న మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో పాటు దోమలు పెరిగి వ్యాధుల భయం ప్రజలను పట్టిపీడిస్తోంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):



### చెత్తతో విసిగిపోయిన ప్రజలు

'చెత్త' సమస్యను ఎదుర్కొంటున్న ఓ ఇంటి యజమాని రాచమడుగు రాజేందర్ రావు ఆవేదన వ్యక్తం చేస్తూ 'రోజూ మున్సిపల్ వాహనాలు వస్తున్నాయి–పోతున్నాయి...' పేరుకుపోయిన చెత్తను తీసుకుపోండని' చెబితే ఇది 27వ వార్డుకి వస్తుంది అంటారు.. మరికొందరు కాదు 28వ వార్డు అంటున్నారే.. కానీ చివరికి ఎవ్వరూ చెత్తను ఎత్తడం లేదు. ఇరవై రోజులుగా ఇలాగే నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### దోమల పంట - వ్యాధుల మంట

చెత్తతో దోమలు వృద్ధి చెంది..వార్డు ప్రజలపై విరుచుకుపడుతున్నాయి. మలేరియా, డెంగ్యూ ముప్పు తలెత్తుతుందేమోనన్న ఆందోళన కుటుంబాలను కుంగదీస్తోంది. రాత్రి నిద్రలేక, పగలు దుర్వాసనతో ఊపిరాడని పరిస్థితి నెలకొంది.

### రహదారిపై ఇబ్బంది

రోడ్డుమీదే చెత్త ఉండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్ళేటప్పుడు ఆ చెత్తను తప్పించుకోవడం కష్టంగా మారింది. స్థానికులు అయితే 'మున్సిపల్ సిబ్బంది తమ బాధ్యతను మరుస్తున్నారు. మాది కాదంటే.. మాది కాదని తప్పించుకుంటూ.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు' అంటూ మండిపడుతున్నారు.

### తక్షణ చర్యలు తీసుకోవాలి

అధికారులు శానిటేషన్ పనులు చేయాలి. 'వార్డు మెంబర్ల పేరుతో ఒకరిపై ఒకరు నెట్టేసుకోవడం మాని, సమస్యను పరిష్కరించకపోతే మున్సిపాలిటీ ఎదుట బైఠాయించక తప్పదు' అంటూ హెచ్చరిస్తున్నారు.

## తొలి టెస్టులో భారత్ ఘన విజయం • ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం

అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది. టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది. అలిక్ అథనాజే (74 బంతుల్లో 3 ఫోర్లతో 38), జస్టిన్ గ్రీవ్స్(52 బంతుల్లో 4 ఫోర్లతో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/31) మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(4/54) నాలుగు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్(2/23)కు రెండు వికెట్లు.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు.




భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది.

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 128 ఓవర్లలో 448/5 పరుగులకు డిక్లెర్ చేసింది. కేఎల్ రాహుల్(197 బంతుల్లో 12 ఫోర్లతో 100), ధ్రువ్ జురెల్(210 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 125, రవీంద్ర జడేజా(176 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104 నాటౌట్) సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(100 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్(2/90) రెండు వికెట్లు తీయగా.. జైడన్ సీల్స్, వారికన్, పిర్ తలో వికెట్ తీసారు.

మరోవైపు దీంతో ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం  భారత్ తొలుత జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అక్కడ ఇంగ్లాండ్?తో టీమ్‌ఇండియా 5 టెస్టు మ్యాచ్?ల సిరీస్? ఆడింది. ఈ టూర్?లో సమష్టిగా రాణించిన భారత్, 2-2తో సిరీస్?ను సమం చేసుకుంది. ఇందులో రెండిట్లో భారత్ నెగ్గగా, మరో రెండు మ్యాచ్?లలో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇక స్వదేశంలో విండీస్?తో టెస్టు సిరీస్?ను ఘనంగా ఆరంభించింది. తొలి మ్యాచ్?లో నెగ్గి 1-0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ విజయంతో భారత్ ప్రస్తుత డబ్ల్యూటీసీలో మూడో విజయం నమోదు చేసింది. దీంతో భారత్ ప్రస్తుతం 55.56 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడింట మూడు విజయాలు సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో టాప్?లో ఉండగా, శ్రీలంక 66.66 రెండో ప్లేస్?లో ఉంది. ఇవి కాకుండా న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా జట్లు 2025- 27 డబ్ల్యూటీసీ సైకిల్?లో ఇంకా ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు.

## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు జట్టు ఎంపిక

### తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ

### కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా



పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు**

వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

## రోహిత్, విరాట్ వన్డే ప్రపంచ కప్ ఆడతారా?

ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత్ వన్డే, టీ20 జట్లను ప్రకటించింది. బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గిల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్సీని అప్పగించారు. ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే జట్టులో ఉన్నప్పటికీ శుభ్‌మన్ గిల్‌కు జట్టు కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. దాంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడటంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు ఇండియా జట్టును ప్రకటించిన తర్వాత చీఫ్ సెలెక్టర్, భారత మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌ను ఓ ప్రశ్న ఎదురైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడతారా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ ను అడిగారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం ప్రస్తుతం దీని గురించి ఏమీ రివీల్ చేయకూడదు అనుకుంటున్నారు' అని తెలివిగా సమాధానం చెప్పారు. కొన్ని రోజుల కిందట బీసీసీఐ మాత్రం రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్లు వన్డే




ప్రపంచ కప్‌లో కీలకం అవుతారని చెప్పింది. అంటే వారు ఆడే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పింది. కానీ తాజాగా అగార్కర్ మాటలు చూస్తే.. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి రోకో ద్వయం ఫిట్ గా ఉండటం ముఖ్యం, ఫాంలోనూ ఉండాలి.  ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ సైతం వారి కెరీర్ ను డిసైడ్ చేస్తుందని కొన్ని రోజుల కిందట బీసీసీఐ నుంచి సమాచారం వచ్చింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024లో భారత్‌ను విజేతగా నిలిపిన తర్వాత పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అదే సమయంలో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనకు ముందు మే 7న రోహిత్ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐదు రోజుల తర్వాత మే 12న విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. దాంతో వారు ఆడే ఫార్మాట్ వన్డేలు మాత్రమే. ఆ కారణంతోనే ఇటీవల జరిగిన ఆసియా కప్ టోర్నీలో వీరిద్దరూ ఆడలేకపోయారు. వచ్చే వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలవడానికి.. జట్టులో యువరక్తాన్ని చేర్చుతున్నారు. అదే సమయంలో రోహిత్, కోహ్లీ లాంటి దిగ్గజాలు జట్టులో ఉంటేనే ప్రయోజనం అని గట్టిగా వినిపిస్తోంది. బీసీసీఐ ఏం చేస్తుంది, వన్డే సిరీస్ లలో వీరు చేసే ప్రదర్శన, ఫిట్ నెస్ పైనే వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిసిందే.

## ట్రోఫీ దొంగ నఖ్వీకి పాక్‌లో సన్మానం



పాకిస్తాన్‌కు తప్పుడు అపోహల్లో జీవించడం, వాటిని నిజమని నమ్మి గొప్పగా జరుపుకోవడంలో ప్రపంచంలో ఎవరూ సాటి రారని ఒక అభిప్రాయం ఉంది. భారతదేశంతో జరిగిన యుద్ధాల్లో ఓడిపోయినా, తమ సైన్యం భారత్‌ను ఓడించిందని ఇప్పటికీ అక్కడి ప్రజలు గట్టిగా నమ్ముతారు. ఇప్పుడు అటువంటి మరో విచిత్రమైన పరిస్థితి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహసిన్ నఖ్వి చుట్టూ నెలకొంది. ఆసియా కప్ 2025 సమయంలో ఆయన ప్రదర్శించిన డ్రామా విషయంలో పాకిస్తాన్ ప్రజలు, రాజకీయ వర్గాల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన టీమ్ ఇండియాకు దక్కాల్సిన ట్రోఫీని దొంగిలించి, తన హెూటల్‌కు తీసుకెళ్ళిపోయిన మొహసిన్ నఖ్వికి ఇప్పుడు పాకిస్తాన్‌లో ఈ చర్యకు గాను సన్మానం చేయబడుతోంది. పాకిస్తాన్ ప్రముఖ వార్తా పోర్టల్ ది నేషన్ ఒక నివేదికలో ఆశ్చర్యకరమైన విషయాన్ని వెల్లడించింది. ఆసియా కప్ 2025లో మొహసిన్ నఖ్వి తీసుకున్న కఠిన వైఖరికి గాను ఆయనకు మెడల్ అందజేస్తున్నట్లు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం సింధ్, కరాచీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది గులాం అబ్బాస్ జమాద్, పీసీబీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు నఖ్వికి షహీద్ జుల్ఫికర్ అలీ భుట్టో ఎక్సలెన్స్ గోల్డ్ మెడల్?ను అందజేస్తామని ప్రకటించారు. ఆసియా కప్ సమయంలో సూత్రబద్ధమైన వైఖరిని అవలంబించడం ద్వారా నఖ్వి పాకిస్తాన్ గౌరవాన్ని పెంచారని నివేదికలో పేర్కొనడం గమనార్హం. మొహసిన్ నఖ్వి చేసిన చర్యల వల్ల పాకిస్తాన్ ప్రతిష్ట నిజంగా పెరిగిందా లేదా అనేది ప్రశ్నార్థకం. ఆయన పీసీబీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే పాకిస్తాన్ జట్టు మరో టోర్నమెంట్‌లో ఘోరంగా ఓడిపోయింది. ఫైనల్‌తో సహా 3 సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓటమి పాలైంది. ఆసియా కప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా విజయం సాధించిన తర్వాత, మొహసిన్ నఖ్వి చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి భారత జట్టు నిరాకరించింది. అప్పుడు ఏసీసీ అధ్యక్షుడు నఖ్వి అక్కడ కూడా డ్రామా చేశాడు. తన పట్టుదల కారణంగా ప్రెజెంటేషన్ వేడుక గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. అంతేకాదు, టీమ్ ఇండియాకు ఇవ్వాల్సిన ట్రోఫీ, ఆటగాళ్లకు వారి మెడల్స్ కూడా లభించలేదు. టీమిండియాకు ఇవ్వాల్సిన ట్రోఫీని మొహసిన్ నఖ్వి దొంగల మాదిరిగా తన హెూటల్‌కు తీసుకెళ్లి రాత్రంతా అక్కడే ఉంచడం అతి పెద్ద వివాదానికి కారణమైంది. ఆ తర్వాత కూడా నఖ్వి తన దుశ్చర్యలను ఆపలేదు. ఏసీసీ మీటింగ్‌లో బీసీసీఐ ట్రోఫీని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను దుబాయ్‌లోని ఏసీసీ ఆఫీసుకు పంపాలని, అక్కడ తాను స్వయంగా ట్రోఫీని అందజేస్తానని పట్టుబట్టారు. అయితే బీసీసీఐ కఠిన వైఖరి కారణంగా, మొహసిన్ నఖ్వి చివరికి ఏసీసీ మీటింగ్‌లో అందరి సభ్యుల ముందు ఫైనల్‌లో జరిగిన డ్రామాకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







## ఓటీటీలోకి మిరాయ్



తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.



## పవన్‌తో మరోమారు దిల్‌రాజ్ సినిమా

టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు.

'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.

## గోపీచంద్ మలినేనితో బాలయ్య సినిమా

వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని మరోసారి కలిసి పని చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు విజయ దశమి సందర్భంగా ప్రకటించారు. చారిత్రక అంశాలతో ముడిపడిన యాక్షన్ కథతో రూపొందనున్న చిత్రమిది. బాలకృష్ణ ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయని చిత్ర బృందం తెలిపింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇక ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాని డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దసరా సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాకి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు.





## పుకార్లకు ఫుల్‌స్టాప్

### నిశ్చితార్థం చేసుకున్న గీతాగోవిందం జంట

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.

## దూకుడు మీదున్న ధనుష్

ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్గ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎ÷-లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు.



## స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
9
ఆదివారం
5 అక్టోబర్ 2025

# ఘనంగా ముగిసిన అపోలో స్వచ్ఛతే సేవా కార్యక్రమాలు



- పది రోజుల పాటు కొనసాగిన ప్రత్యేక క్లీన్లీనెస్ క్యాంపెయిన్
- స్వచ్ఛత అంటే శుభ్రత మాత్రమే కాదు
- జీవన విలువ అని చాటిన విద్యార్థులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, అక్టోబర్ 4: చిత్తూరు మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీలో పది రోజుల పాటు నిర్వహించిన స్వచ్ఛతే సేవా ప్రత్యేక క్యాంపెయిన్ శనివారం ఘనంగా ముగిసింది. ది అపోలో యూనివర్శిటీ, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ , అపోలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డా. ప్రసాద్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది అపోలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ – "పది రోజుల పాటు క్యాంపస్ అంతటా జరిగిన స్వచ్ఛతే సేవా కార్యక్రమాలు సమగ్రత, విజిబిలిటీతో చాలా బాగా జరిగాయి. పర్యావరణం పట్ల మనం చూపించే శ్రద్ధకు ప్రతిస్పందనగా ప్రకృతీ అదే విధంగా మనపై ప్రభావం చూపుతుంది. స్వచ్ఛతే సేవా కార్యక్రమం ఒక్క సంవత్సరం కార్యక్రమం కాకుండా, ప్రతిరోజూ మన జీవిత భాగంగా మారాలి," అని పేర్కొన్నారు రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ల మార్గదర్శకత్వంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 3 వరకు సాగిన ఈ క్యాంపెయిన్‌లో హాస్టల్ క్లీన్‌లీనెస్ వీక్, డిజిటల్ క్లీన్ డ్రైవ్, వీడ్ కలెక్షన్, ప్లాంటేషన్ డ్రైవ్, క్లీన్ గ్రీన్ ఉత్సవ్, హౌస్ కీపింగ్ సిబ్బందికి హెల్త్ చెకప్స్, ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛతా డ్రైవ్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్లాస్‌రూమ్‌లు, హాస్టల్ గదులను పరిశుభ్రంగా ఉంచి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. "ట్రాష్ టు క్రాఫ్ట్" కార్యక్రమంలో సృజనాత్మకతను ప్రదర్శించి, వ్యర్థాన్ని వనరుగా మలచిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా బహుమతులు ప్రదానం చేశారు. డ్రామా క్లబ్ విద్యార్థులు ప్రదర్శించిన "స్వచ్ఛత – ప్రతి ఒక్కరి బాధ్యత" అనే స్కిట్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ది అపోలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు, ఎఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు హేంమాద్రి రెడ్డి, గాయత్రి, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెల్లనీళ్లపల్లిని సందర్శించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ తెల్ల నీళ్లపల్లిని శాప్ చైర్మన్ రవి నాయుడు సందర్శించారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఇంటికి ఆయన వచ్చారు ఆయనను గువ్వల రమేష్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు పుష్ప గుచ్చమిచ్చి దుశాలవాలతో ఘనంగా సన్మానించారు అనంతరం కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజా రంజక పథకాలపై సమీక్షించారు ముఖ్యంగా క్రీడల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇరువురు చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో పుంగనూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి నాయకులు బోయకొండ సుబ్బు ఎనమసానిపల్లి నాగరాజు రెడ్డి సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకటరమణ సోషల్ మీడియా ప్రతినిధి కళ్యాణ్ పవన్ అర్జున్ రాయల్ పాలెం రెడ్డి సోము తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కళా భూషణ్ అవార్డు అందుకున్న నూకపంగు ఈదయ్య




**నేటి సాక్షి అనంతగిరి :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల మనం పత్రిక రిపోర్టర్ నూకపంగు ఈదయ్యకు మీడియా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎంతో నిబద్ధతతో పనిచేసినందుకు త్యాగరాయగానసభ చిక్కడపల్లిలో శనివారం కళా భూషణ్ పురస్కార్ అవార్డును మహాశాస్త సేవ ట్రస్ట్ వారు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నూకపంగు ఈదయ్య మాట్లాడుతూ ఇంత మంచి అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ అవార్డును ప్రధానం చేసిన ట్రస్టు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డును అందుకోవటం వల్ల మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు.

## దసరా శుభాకాంక్షలు

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ వాస్తవ్యులు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ఆరు నెలల్లో ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

- ఆరు నెలల్లో ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం- హరీశ్ రావు
- టిమ్స్ ఎల్‌బీ నగర్ ఆసుపత్రిని పరిశీలించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను పడావు పెట్టిన చేతగాని సీఎం



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04:** హైదరాబాద్ నగరానికి నాలుదిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. టిమ్స్ ఎల్‌బీ నగర్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, మాజీ చైర్మన్లు, ఇతర సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వందేళ్ల ముందు చూపు కేసీఆర్ ది అయితే, మంద బుద్ధి కాంగ్రెస్ పార్టీది రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను పడావు పెట్టిన చేతగాని సీఎం రేవంత్ అని వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ లను పూర్తి చేసి వినియోగంలోకి తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేసీఆర్ మీద కక్షతో ఆసుపత్రులపై పగ పెంచుకోవడం దారుణం ప్రజల ప్రాణాలు కాపాడే ఆసుపత్రులతో రాజకీయాలు చేయడం తగదు డేట్లు, డెడ్‌లైన్లు మారాయి తప్ప పనులు పూర్తి కావడం లేదు బీఆర్ఎస్ మంజూరు చేసిన మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలను రద్దు చేయడం దుర్మార్గం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఒకటో తేదీనే జీతాలు అన్న రేవంత్‌రెడ్డి, 6 నెలలుగా బస్తీ వైద్యులకు, సిబ్బందికి ఎందుకు వేతనాలు చెల్లించలేదు?రూ. 1400 కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టి, పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు కంటి వెలుగు పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? బీఆర్ఎస్ పాలనలో పురోగమనం – కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రుల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేయాలి

- ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేయాలి
- మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య



**నేటిసాక్షి/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం షెడ్యూల్ ఏరియాలో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేసి ఆదివాసి గిరిజనులకు అన్ని స్థానాలు కేటాయించాలని శనివారం మంగపేట తాహసిల్దార్ తోట రవీందర్ ను ఎంపీడీవో పొదిల్ల శ్రీనివాస్ ను కలిసి మెమొరాండం ఇచ్చిన ఆదివాసి ప్రజా సంఘాలు పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ షెడ్యూల్ ప్రాంతం చట్టం ప్రకారం ఆర్టికల్ నెంబర్ 243 టి ప్రకారం నాన్ షెడ్యూల్ ఏరియాలో జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్స్ వర్తిస్తాయని సూచిస్తుంది కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఆర్టికల్ నెంబర్ 243 జెడ్ సి మరియు 244వ ఆర్టికల్ కింద క్లాస్ (1) లో పేర్కొనబడిన షెడ్యూల్ ప్రాంతాలకు మరియు క్లాస్ (2) లో పేరుకోనబడిన ఆదివాసి ప్రాంతాలకు వర్తించదు తెలంగాణ ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్ 1359 పస్లీ ప్రకారం ట్రైబల్ ఏరియాలో గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడం కానీ నివాసం ఉండడం గానీ నిషేధం ఉన్నప్పుడు షెడ్యూల్ ఏరియాలో జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ నోటిఫికేషన్ జనరల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం తక్షణమే షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి గిరిజన చట్టాలను విస్మరించి ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్లను రద్దుచేసి గిరిజన ప్రాంత పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ చట్టం 1996 మరియు 1998 ది ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు రిజర్వేషన్ ఇస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలి ఏజెన్సీ ప్రాంతంలో 1/59 ప్రకారం గిరిజనేతరుల వలసలు చట్ట విరుద్ధమైనప్పుడు ప్రజా ప్రతినిధులుగా గిరిజనే తరులకు రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ విరుద్ధమె పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ (షెడ్యూల్ ప్రాంత) చట్టాలు షెడ్యూల్ ప్రాంతాలలో అమలు చేయాలని ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా ప్రకటించిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దుచేసి షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో ఆర్టికల్ నంబర్ 244 ప్రకారంగా 5వ షెడ్యూల్ ప్రాంతంలో అన్ని జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలను ఆదివాసి గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ రీ నోటిఫికేషన్ ఇవ్వాలని లేనియెడల జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలు గిరిజన గుడెలు గ్రామాలలో ఎలక్షన్లు బహిష్కరిస్తామని తెలుపుతూ ఈ కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, ఉద్యోగ సంఘం నాయకులు గొప్ప సమ్మారావు, మద్దెల అంజయ్య, కొండ చెంచయ్య ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు తాటి నాగరాజు నల్లబోయిన లక్ష్మణరావు తోలేం నరసింహారావు పోదెం నాగేష్ అనేబోయిన సమ్మయ్య కుర్సం రమేష్ తోలేం సుధాకర్ ఎట్టి సారయ్య పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
5 అక్టోబర్ 2025


# మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వం

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

- అందుకే ఆటో డ్రైవర్లకు అండగా నిలిచింది
- ఇదే ఏ.పి సియం చంద్రబాబు పాలనాదక్షత..
- ఎన్డీ.ఏ. సర్కార్ గొప్పతనాన్ని చాటాలి
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- సూపర్ సిక్స్ సూపర్ హిట్- ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్- 4 :** మాది ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే సంక్షేమ ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. అందుకే ఆటో కార్మికుల కష్టాన్ని గుర్తించి, ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని తీసుకొచ్చి, వారికి ఏటా 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, ఆదుకుంటోందని ఆయన తెలియజేశారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనా అధ్యక్షతకు నిదర్శనమని కొనియాడారు. మంచి చేసే కూటమి ప్రభుత్వ గొప్పదనాన్ని ఆటో కార్మికులు చాటి చెప్పాలని ఎంపీ సూచించారు. శనివారం చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో ఆటో డ్రైవర్ సేవలో అనే పథకాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నగర మేయర్ అముద, చూడ చైర్మన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సివిఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్ని అంది పుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తెలిపారు ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి సృష్టించుకొని చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చడం కోసం ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తుందన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అందించిన రూ.15000 ఆర్థిక సాయం కుటుంబ అవసరాల కోసం వినియోగించుకునే అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఎలాంటిఇబ్బందులుకలగకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే సమస్యను పరిష్కరించి వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుతామని వివరించారు. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి ఈరోజు జిల్లాలో అన్ని నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని సుమారు 6777 మంది లబ్ధిదారులకు 10.16 కోట్ల రూపాయలు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు డ్రైవర్ లందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు త్వరలో రవాణా రంగంలో మంచి మార్పులు ప్రభుత్వం తీసుకురావడానికి చర్యలు చేపడుతూ ఉన్నదని తెలిపారు, ఆటో డ్రైవర్లకు తక్కువ వడ్డీతో, రుణం అందించడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నది తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిన సందర్భంలో కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ.4000 కు పెంచామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. దీపం -2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏటా రూ.15000 ఆర్థిక సాయం చేశామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామన్నారు. ఆటోడ్రైవర్లు ఆత్మాభిమానంతో వ్యవహరిస్తూ మహిళలకు గౌరవం అందించాలన్నారు. ఎవరైనా తమ వెహికిల్ లో వస్తువులు పోగొట్టుకుంటే తిరిగి తెచ్చి ఇచ్చే విధానం అభినందనీయమన్నారు. పరిమితికి మించి ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకొని ప్రమాదకర రీతిలో ప్రయాణం చేయడాన్నినియంత్రించుకోవాలని సూచించారు. అనంతరం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 1402 మంది లబ్ధిదారులకు రూ 2,10, 30,000 లు మెగా చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సభికులు తిలకించారు అంతకు మునుపు చిత్తూరు గాంధీ విగ్రహం నుండి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నాగయ్య కళాక్షేత్రం వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి



- పేట జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన- పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 4 :** శనివారం రోజు లిజిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయం (డీపీవో) లోని వివిధ విభాగా లను ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, , స్టోర్ తదితర ఆఫీస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును వివరంగా పరిశీలించి, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ విధి విధానాలను పరిశీలించి ప్రతి ఆఫీసులో (5s) రికార్డుల క్రమ పద్ధతి నీ ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని మరియు జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ గారు సిబ్బందితో మాట్లాడి... ప్రజాసేవలో క్రమశిక్షణ, పారదర్శకత మరియు సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పి రియాజ్ హుల్ హాక్, నరసింహ, లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరత.. నిస్వార్థ నేత.. జువ్వాడి..!



## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**నేటిసాక్షి, రాయికల్ :** సర్పంచిగా పనిచేసినా.. సమితి అధ్యక్షుడిగా సేవలందించినా.. రాష్ట్ర మంత్రి హోదాలో తిరిగినా.. ఆయన తుది శ్వాస విడిచే వరకు నిరాడంబరత.. నిస్వార్థ నేతగా ప్రజల మన్ననలను పొందిన దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసర ణీయమన్నారు. అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని, రత్నాకర్రావు ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన రాజకీయ దిగ్గజాలతో ఆయన కదం పదం కలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్, అత్తినేని గంగారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్,మున్ను,రాజారెడ్డి,చింతలపల్లి గంగారెడ్డి, తలారి రాజేష్, కోడిపెల్లి ఆంజనేయులు,బొడ్డం అంజిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్, నరేష్, సాయి, సంతోష్, రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై మక్తల్ లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 4 :** కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శనివారం మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్ నందు మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారం నేడు ఉదయము మక్తల్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేష్ కుమార్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి గారు మాజీ ఎంపిపి గడ్డంపల్లి హనుమంతు, మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేష్ గారు మత్స శాఖ జిల్లా మాజీ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్, ఏఎంసి డైరెక్టర్లు, ఎం శ్రీనివాసులు రంజిత్ రెడ్డి గారు ఫయాజ్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డర్ తాయప్ప, కావలి శ్రీహరి గారు చందాపూర్ రాములు,భీమ్ రెడ్డి పూజ శివ గడ్డం రమేష్, రహమాత్ పాషా మరియు మండల పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోయి రావమ్మా! మళ్లీ రావమ్మా!

## పల్లెల్లో ముగిసిన బతుకమ్మ సంబరాలు



**నేటిసాక్షి, రాయికల్ :** దసరాకు ఒకరోజు ముందు రాయికల్ పట్టణంలో బతుకమ్మ సంబరాలు ముగియగా రాయికల్ మండల పరిధిలోని మేజార్టీ గ్రామాల్లో శనివారం బతుకమ్మ సంబరాలను అడపడుచులు ఘనంగా జరుపుకున్నారు. రాయికల్ మండల పరిధిలోని రామాజీపేట, అల్లీపూర్, ఇటిక్యాల, భూపతిపూర్, మూటపెల్లి, కొత్తపేట, కట్కాపూర్,ఆలూర్ తదితర గ్రామాల్లో శనివారం సద్దుల బతుకమ్మను మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. బతుకమ్మలను తీరొక్క పూలతో అలంకరించి ఊయ్యాల పాటల మధ్య స్థానిక చెరువుల వద్దకు తీసుకెళ్లి పోయి రావమ్మా%౯%మళ్లీ రావమ్మా...బతుకమ్మ అంటూ ఘనంగా నిమజ్జనం చేసారు.

# దొంగకు దేహశుద్ధి

## దొంగతనానికి పాల్పడ్డ యువకుడ్ని విద్యుత్ స్తంభానికి కట్టేసిన కాలనీవాసులు



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 4:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని మాధవరం వెళ్లే రహదారిలో ఉన్న కాలనీలో శనివారం తెల్లవారుజామున మూడున్నర మూడున్నర ప్రాంతంలో కాలనీకి చెందిన జనార్దన్ గౌడ్ ఇంటిలో దొంగ యువకుడు కిటికీల తలుపులు పగలగొట్టి దొంగతనం చేయబోవుగా కాలినివాసులు గమనించి దొంగ యువకుని పట్టుకొని కాలనీవాసులు దేహశుద్ధి చేశారు. అనంతరం కాలనీలో గల విద్యుత్ స్తంభానికి దొంగ యువకుడ్ని తాళ్లతో కట్టి వేయడం జరిగింది.

# దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి

## శంకర్పల్లి మండలంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్పల్లిలో హనుమాన్ నగర్ కాలనీలో గల వీరాంజనేయ స్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రులు ముగిశాయి నవరాత్రులలో అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్క రూపంలో కొలువుదీరినారు నవరాత్రులలో ప్రతిరోజు అమ్మవారి పూజలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శ్రీరామ్ కాలనీవాసులు హనుమాన్ నగర్ మారుతి నగర్ శంకర్పల్లి ప్రజలు నవరాత్రి ముగింపు కార్యక్రమంలో మహిళలు పెద్దలు యువకులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు హనుమాన్ నగర్ కాలనీవాసులు వచ్చిన ప్రజలకు కృతజ్ఞలకు తెలిపారు

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**నేటిసాక్షి, రాయికల్ :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధించేలా పని చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డిసూచించారు. రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. రాయికల్ మండలంలోని 14 ఎంపిటిసి స్థానాల్లో అత్యధిక మెజార్టీ సాధించి ఎంపిపి పీఠంతో పాటు జడ్పిటిసి స్థానాన్ని కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. జగిత్యాల నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. కార్యకర్తలు అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్, అత్తినేని గంగారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, చింతలపల్లి గంగారెడ్డి, తలారి రాజేష్, కోడిపెల్లి ఆంజనేయులు, బొద్దం అంజిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్, సంతోష్, రాజేందర్ , సాగర్, రామ్ రెడ్డి, తిరుపతి, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు**



**నేటి సాక్షి అనంతగిరి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో అవినీతి మయంగా మారిన నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాలనలో అవినీతి రహితంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని అన్నారు.సస్యశ్యామలంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు.ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే బి ఆర్ ఎస్, బీజేపీ నేతలను నిలదీయాలని ఆయన అన్నారు.గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని ఆయన గుర్తు చేశారు.ఆర్టీసీ బస్సులో మహిళ ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,బీటీ రోడ్లు, సీసీ రోడ్లు,మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు.ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయని అన్నారు.

## మోహన్ రావు పేటలో బతుకమ్మ సంబరాలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని మోహనరావు పేట గ్రామంలో బతుకమ్మ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు బతుకమ్మలు అలంకరించి, బతుకమ్మ పాటలతో, డీజే సప్పులతో, మహిళలు కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.


## నూతన దంపతులను ఆశీర్వదించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 04:** నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు వర్ణం నరసింహారెడ్డి, సాయి ప్రసన్న వివాహం జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, స్వప్న దంపతులు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, డివిజన్,మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రతతో పాటు బాధ్యతగా వాహనాలు నడపండి

- **ఆటో డ్రైవర్లు భద్రతతో పాటు.. బాధ్యతగా వాహనాలు నడపండి, ప్రయాణికులకు సేవలు అందించండి : ఎమ్మెల్యే డా. థామస్**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) గంగాధర నెల్లూరు :** గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం " ఆటో డ్రైవర్ల సేవలో " పథకాన్ని ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డా. థామస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. థామస్ మాట్లాడుతూ.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాలోచన చేసి రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామని, బడ్జెట్ లోటులో ఉన్నా, హామీలు చెప్పినవితో పాటు చెప్పనవి అనగా ఆటో డ్రైవర్లకు సైతం ఏడాదికి రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. నాయకుడంటే.. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చే దిశగా ప్రజలకు సేవ చేయాలని, కుల, మత, జాతుల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొట్టే గత నాయకులని మీరు చూశారని.. అలాంటివాళ్లు నాయకులు కాదు.. వారు టెర్రరిస్టులు అని గత ఎమ్మెల్యే నారాయణ స్వామి గురించి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే థామస్ నాయకుడికి సరైన నిర్వచనం చెప్పారు.

**ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ..**

నేను ఆటో వాణ్ణి.. ఆటో వాణ్ణి అన్నగారి రూటు వాడ్ని, న్యాయమైన రేటు వాడ్ని, ఎదురులేని ఆటగాడిని, అందమైన పాట గాడిని, మంచోళ్ళకు మంచివాన్ని, తప్పుడోళ్ళ వేటగాడిని, అచ్చమైన తెలుగు వాడిని, మచ్చలేని మనసు వాడిని రా.. అంటూ భాష సినిమా పాటలు పాడి అలరించి ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తమ వాహనాలకు సంబంధిత రికార్డులను, భీమా తదితర మోటారు వాహన చట్టానికి అనుగుణంగా తమ వాహనాలను భద్రత చర్యలతో నడపాలని సూచించారు. ప్రయాణికుల వద్ద న్యాయపరమైన రేట్లు తీసుకోవాలని.. అవకాశమున్నచోట గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు ఉచితంగా సేవలు అందించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాన్ని గత ప్రభుత్వాలు హేళన చేసి మాట్లాడారని, కూటమి ప్రభుత్వంలో అరకతో ఉన్న ప్రతి ఆటో, మ్యాక్స్ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు.. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలోని 936 మంది ఆటో డ్రైవర్లకు రూ. 1.40 కోట్ల రూపాయల సొమ్మును నేడు వారి అకౌంట్లో జమ చేసిందని అన్నారు. గత ప్రభుత్వం లాగా నమ్మించి మోసం చేయలేదని, అర్హత ఉండి లబ్ధి పొందని వారికి సైతం.. త్వరలో మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఉద్దేశించి మాట్లాడుతూ..**

నేను అంబేద్కర్ వారసుడు అని గొప్పలు చెబుతూ.. పాలన కాలాన్ని వృధాగా కాలక్షేపం చేశాడని, నిజమైన అంబేద్కర్ వారసులం కాబట్టే.. ఎక్కడైతే భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిందో.. అక్కడే గంటల వ్యవధిలో కాంస్య అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసి ఘన నివాళి అర్పించామని.. ఇలాంటి అబద్ధాలకోరును తరిమి తరిమి కొట్టాలని ఓటర్లకు.. ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే థామస్ పిలుపునిచ్చారు. సరైన రాజకీయ నాయకుడు లేదు కాబట్టే.. ఇన్నేళ్లు నీ ఆటలు సాగింది నారాయణ–స్వామీ.. ఇక కాలం చెల్లదు అని మీడియా మూలంగా ఆయనను హెచ్చరించారు. ఏ రోజైతే నువ్వు చనిపోతావో అప్పుడే జీడీ నెల్లూరు నియోజకవర్గానికి నిజమైన స్వాతంత్రం లభిస్తుందని ఘాటుగా.. ఎమ్మెల్యే థామస్ నారాయణస్వామిని విమర్శించారు. కేంద్రంలో.. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ డబుల్ ఇంజన్ పాలనలో మరింతగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో సైతం.. బీజేపీ ఇన్చార్జ్ రాజేంద్రన్, జనసేన ఇన్చార్జ్ యుగంధర్ పొన్న తో కలసి ఎమ్మెల్యేగా మా ముగ్గురి కలయికతో నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను నిర్వీర్యం చేయడం తథ్యం అని.. అది అతి తక్కువ సమయంలోనే అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎమ్మెల్యే డా. థామస్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలోని 936 మంది ఆటో డ్రైవర్లకు రూ. 1.40 కోట్ల రూపాయల డిజిటల్ చెక్కును అందజేశారు. దీనిపై ఆటో డ్రైవర్లు థాంక్యు సీఎం అంటూ.. ప్లకార్డులు చేత పట్టుకుని భారీ ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, యూనియన్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆటో డ్రైవర్ల సేవలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో.. ప్రతి ఒక్క ఆటో కార్మికుడికి.. ఎమ్మెల్యే డా. థామస్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి



- **అమ్మవారివిగ్రహాన్ని తొలగించిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి- సామ రంగారెడ్డి**

**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 :** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలో కన్యకా పరమేశ్వరి అమ్మవారివిగ్రహాన్ని తొలగించిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని ఎల్బీనగర్ బీజేపీ ఇన్చార్జి సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు నందనవనం కాలనీలో శుక్రవారం కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలోని అమ్మవారి విగ్రహాన్ని కొందరు దుండగులు తొలగించి దేవాలయం బయట పడవేయడం జరిగింది బిజెపి ఎల్బీనగర్ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి తీవ్రంగా ఖండిచారు ఈ దుశ్చర్యను ఖండిస్తూ శనివారం హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ డివిజన్ బిజెపి నాయకులతో కలసి దేవాలయాన్ని సందర్శించి స్థానిక ప్రజలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామ రంగారెడ్డి మాట్లాడుతూలి దేశ ప్రజలందరూ దసరాఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందుతున్న సమయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనంకాలనిలో అమ్మవారి విగ్రహాన్ని అప్రవితం చేయడం దుర్మార్గమైన చర్యగా హిందూ బంధువులందరూ భావిస్తున్నారు అని , గత కొన్నాళ్లుగా భాగ్యనగరంలో దేవాలయాలపై దాడులు, విగ్రహాల అపవిత్రత ఎక్కువవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే హిందువుల ఐక్యతే దేవాలయాలకు రక్ష అని తెలిపారు. అలాగే నందనవనంలోని దేవాలయాలు, పార్కులు అసాంఘిక శక్తులు, మాదకద్రవ్యాల వినియోగానికి నిలయంగా మారుతున్నాయని, ఈ పరిస్థితిని అరికట్టడానికి ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అమ్మవారు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని స్థానిక సీఐని కోరారు.కన్యకా పరమేశ్వరి దేవాలయ అభివృద్ధికి బిజెపి తనవంతు కృషి చేస్తుందని, దేవాలయ రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులను సూచించారు.డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, సంఘటన జరిగి 48 గంటలు గడిచినా స్థానిక కార్పొరేటర్ సుజాత నాయక్ మరియు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించకపోవడం, మౌనం విగ్రహాన్ని అపవిత్రం చేసిన దుండగులకు వత్తాసు పలికినట్టే" అని విమర్శించారు.బిజెపి పార్టీ దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డివిజన్ నాయకులు, మోర్చా నాయకులు, వివిధ కాలనీ వాసులు జిల్లా నాయకులు, రాజేంద్రప్రసాద్, గజ్జల రాజు గౌడ్, గౌని వెంకటేష్ గౌడ్, కాటన్ శేఖర్ గౌడ్, పాశం జీవన్ రెడ్డి , చంద్రకాంత్, శ్రీకాంత్ గౌడ్, మల్లేష్ యాదవ్, గణేష్, పందుల రాజు గౌడ్, బాలరాజు, శివకృష్ణ, ప్రవీణ్, సంతోష్ రెడ్డి, రాజు ముదిరాజ్, అంజి ముదిరాజ్, నరేష్ రామకృష్ణ,శ్రీనివాస్ యాదవ్, సుధీర్ అక్కడున్న స్థానికు మహిళలు అనిత, స్వరూప, లక్ష్మి, పాల్గొనడం జరిగింది.

# ఆటో కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వా లక్ష్యం

- **ఆర్డీవో రామ్మోహన్**
- **3499 మంది ఆటో కార్మికులకు రూ. 5.15 కోట్లు వాహన మిత్ర**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** రాష్ట్రంలోని ఆటో, టాక్సీ, క్యాబ్ కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని చంద్రగిరి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ అన్నారు. శనివారం చంద్రగిరిలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు ఆర్డీవో రామ్మోహన్ అధ్యక్షతన కూటమి పార్టీల నాయకుల ఆధ్వర్యంలో వాహన మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని 3499 మంది ఆటో కార్మికులకు రూ. 5.15 లక్షలను దసరా కానుకగా ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళల కోసం ప్రభుత్వం మహిళ శక్తి పథకం ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. దీంతో ఆటో కార్మికులకు జీవ–నోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆటో కార్మికుడికి ప్రతి ఏటా దసరాకు రూ. 15 వేలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.... చేతల ప్రభుత్వమని, ప్రతి కార్మికుడికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆటో కార్మికులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం పథకం ప్రారంభించిన వెంటనే బ్యాంకు ఖాతాలకు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆటో, టాక్సీ, క్యాబ్, యజమానులు, కార్మికులు, టిడిపి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాం సుబ్బయ్య, రవాణా శాఖ అధికారి. శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ గౌస్ బాషా, చేకూరి జనార్దన్ చౌదరి, వి రమేష్ రెడ్డి, ఏ బాలకృష్ణ,, సక్కకూరి ధనంజయ రెడ్డి, బిజెపి నాయకులు పురుషోత్తమ నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, బెల్లంకొండ రమేష్, ఆటో కార్మిక సంఘాల నాయకులు, కూటమి పార్టీల నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
5 అక్టోబర్ 2025



# రైతే - రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- సామూహిక ఎలుకల నివారణకు మందులు పంపిణీ
- పంపిణీ చేస్తున్న డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** రైతే – రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నారు.పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం రైతు సేవా కేంద్రంలో రైతుల పక్షపాతి మన ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు , రైతు బాంధవుడు మన శాసన సభ్యులు నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో మొన్న అన్నదాత సుఖీభవ పథకంతో మొదలై నేడు రైతులకు పంట నష్టం కాకుండా సామూహిక ఎలుకల నివారణకు మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఎలుకల వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎలుకల మందును ఎలా ఉపయోగించాలో రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రైతులు ఈ అవగాహన కార్యక్రమాలకు క్రమంగా హాజరుకావాలని ఈ సందర్భంగా రైతులను కోరారు.దీనిలో భాగంగా రైతు సేవా కేంద్రాల్లో రైతులందరికీ ఉచితంగా ఎలుకల నివారణ మందులను (ముఖ్యంగా బ్రోమోడయోలిన్ వంటివి) పంపిణీ చేసారు మరియు వాటిని ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. రైతులు తమ పొలాల్లో సామూహికంగా ఒకేసారి ఈ మందును వాడటం ద్వారా పంటలను కాపాడుకోవచ్చు అని ఈ సందర్భంగా సూచించారు.కార్యక్రమం యొక్క లక్ష్యం ఎలుకల వల్ల పంటలకు కలిగే నష్టాన్ని తగ్గించడం.రైతుల దిగుబడిని పెంచి, వారు ఆర్థికంగా బలపడడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంమన్నారు.పంటలను కన్నబిడ్డల వలె సంరక్షించుకోవాలి ఈ సందర్భంగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివ కుమారి, వ్యవసాయ సహాయకులు సునీత, ధన్యత, గ్రామ కార్యదర్శి సుజాత గారు, సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వ దసరా కానుక





- ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం
- కార్మిక వర్గాలకు అండగా తెలుగుదేశం
- రూ.15 వేల ఆర్థిక సాయం - రూ.435 కోట్లు విడుదల
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు.

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని సీఎం నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా నిలవడానికి కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్నికల హామీలో లేని ఈ పథకాన్ని అమలు చేసి ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందజేశారని తెలిపారు. దసరా పండుగ కానుకగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనుందని, ఇందుకోసం ప్రభుత్వం రూ.435 కోట్లు విడుదల చేసినట్లు ప్రకటించింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే కార్మికుల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. “కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. అసంఘటిత రంగంలోని ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు రూ.15 వేల ఆర్థిక సాయం అందజేయడం సీఎం చంద్రబాబు గారి చిత్తశుద్ధికి నిదర్శనం” అని ఏలూరి పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. “అప్పుడు గుంతల రోడ్లు, పోలీసు కేసులు, వైసీపీ నేతల బెదిరింపులతో ఆటో డ్రైవర్లు బెంబేలెత్తిపోయారు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. కూటమి ప్రభుత్వం రూ.1400 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేసింది” అని ఎమ్మెల్యే వివరించారు.గత ప్రభుత్వంలో రూ.10 వేల చొప్పున మాత్రమే ఇచ్చిన చోట, కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేయడం గమనార్హమని ఆయన అన్నారు. “జగన్ ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం రూ.435 కోట్లు వెచ్చించింది. ఇది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు దసరా కానుక మాత్రమే కాదు –భరోసా కూడా” అని ఏలూరి పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతిరోజూ వేలాదిమందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారని ఆయన తెలిపారు. “వారి వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్, కుటుంబ అవసరాల కోసం ఈ సాయం చాలా ఉపయుక్తం అవుతుందన్నారు. గత ప్రభుత్వంలా వేధింపులు, గ్రీన్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్ భయాలు లేవు. కూటమి ప్రభుత్వం నిజమైన కార్మికుల ప్రభుత్వం” అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.

# మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ప్రభుత్వ వైఫల్యం

## సబితాఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల నియోజకవర్గం అంతారం గ్రామం లో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజల కష్టాలను తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు శ్రీమతి. పి. సబితా ఇంద్రారెడ్డి గారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం పిల్లలకు శాపంగా మారిందని, తల్లిదండ్రులు పొలం పనులకు పోతే నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాల్సిన ఈ చిన్న పిల్లలు మిషన్ భగీరథ రాక బోరు నీళ్లు పట్టుకోవడం చాలా బాధాకరమని, గ్రామ ప్రజలు తాగు నీటి కోసం పడుతున్న కష్టం మారుమూల ప్రజలకు శాపంగా మారింది అని ఆవేదన వ్యక్తము చేశారు, ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నాం అని తెలిపారు. పథకాలు అమలులో వైఫల్యం.పరిపాలనలో వైఫల్యం చివరకు కెసిఆర్ గారు ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా



చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందినదని తెలిపారు .

# స్వచ్ఛ బాపట్లగా తీర్చిదిద్దుతా

## బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా,(బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణంలోని ఉన్న చెత్తాచెదారంని తొలగించి స్వచ్ఛ బాపట్లగా ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు.బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు శనివారం కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. జి.బి.సి. రోడ్డు,ఇతర ప్రధాన రోడ్ల వెంబడి పారిశుధ్యాన్ని స్వయంగా పరిశీలించారు.వార్డుల నందు ప్రతిరోజు నిర్వహించే పారిశుద్ధ్య పనులు పురోగతి పై శానిటరీ ఇన్స్పెక్టర్ లకు పలు సూచనలు చేసారు. పారిశుధ్యం విషయం లో అలసత్వం వద్దని ఎప్పటికప్పుడు వార్డుల నందు పర్యటించాలని ఆదేశించారు.దోమల నివారణకు ఫాగ్గింగ్ తప్పనిసరిగా ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు. డ్రైనేజీ పూడిక తీత పనులను ఎప్పటికప్పుడు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం విషయమై కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పట్టణం లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం లో ఉందని అన్నారు.సిబ్బంది ప్రతిరోజు దుకాణాల పై దాడులు నిర్వహించి దుకాణాలపై జరిమానాలు విధిస్తున్నారని అన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో సహకరిస్తే 100 % సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయవచ్చని ఆకాంక్షించారు. అనంతరం గుంటూరు ఫ్లైఓవర్ క్రింద, కలెక్టర్ కార్యాలయ రోడ్డు నందు గల పార్కు సుందరీకరణ పనుల పురోగతిని పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సాధ్యమైనంత త్వరలోనే సుందరీ కరణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ పర్యటనలో వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ ఉన్నారు.

# దేవక్కపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## తల్లి, కుమార్తె దుర్మరణం



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలం, దేవక్కపల్లి రాజీవ్ రహదారి కూడలి వద్ద శనివారం సాయంత్రం భయానక రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారి పక్కన సీతాఫలాలు కొనుగోలు చేస్తున్న ఓ కుటుంబంపై వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వ్యాను బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో తల్లి, కుమార్తె దుర్మరణం చెందగా, మరొకరు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల సమాచారం ప్రకారం, కరీంనగర్ జిల్లా బొమ్మకల్‌కు చెందిన శ్రీరామోజు సుమన్, వీణ దంపతులు, వారి ఇద్దరు కుమార్తెలు మనస్విని, యశస్వినితో కలిసి దసరా పండుగ సందర్భంగా కోహెడ మండలం వింజపల్లిలోని పుట్టింటికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో దేవక్కపల్లి వద్ద సీతాఫలాలు కొనుగోలు చేసేందుకు బైక్ ఆపారు.ఆ సమయంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాను, ముందు వెళ్తున్న వరి కోత యంత్రం విడిభాగాలను తీసుకెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ఢీకొన్న ప్రభావంతో ట్రాక్టర్‌లోని భారీ లోహ భాగం రహదారి పక్కన ఉన్న కుటుంబంపై పడి, వీణ, చిన్న కుమార్తె మనస్విని అక్కడికక్కడే మృతి చెందగా, సుమన్, పెద్ద కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు అప్రమత్తంగా స్పందించి, క్షతగాత్రులను టోల్గేట్ అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సుమన్, ఎస్ఐ సౌజన్య ఘటనాస్థలాన్ని పరిశీలించారు.ప్రమాదానికి కారణమైన డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడిపినట్టు పోలీసులు నిర్ధారించారు.మృతుల బంధువుల పిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని వారు తెలిపారు.


# సాధారణ స్థానిక ఎన్నికల నిర్వహణకు సమాయత్తం



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 04:** 2వ సాధారణ స్థానిక ఎన్నికల నిర్వహణకు సమాయత్తం. నల్లబెల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2వ సాధారణ స్థానిక ఎన్నికలు–2025 అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ మండల ప్రత్యేక అధికారి ఏ.దేవేందర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సూచనలు ఇచ్చారు. ఎన్నికల ఏర్పాట్ల సమీక్ష అధికారుల సమన్వయం గురించి చర్చించడం జరిగింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పసరగొండ రవి, స్థానిక ఎస్సై వి.గోవర్ధన్, మండల ఏఈపిఆర్ ఎండి అమీర్ సల్మాన్, సూపర్డెంట్ ఎండి అబిద్ అలీ, గ్రామపంచాయతీ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విజయ దశమి శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం హన్మంత్ రెడ్డి ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ: సంతోషాలతో జీవించేలా ఆ దుర్గా మాత ఆశీర్వదించాలని ప్రార్థించారు. చెడు పై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని చెడు పై పోరాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డి సి సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాగిరి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రల సదానందం, బహదూరుపల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తగూడెం యాదగిరి, శంబిపూర్ శంకర్, కొత్తగూడెం లక్ష్మీ నారాయణ, బల్లెం.శ్యామ్, జె ఆనంద్, పి. గోపాల్, సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండండి.

## కమిషనర్ ఎన్. మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరంలో వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్లు 0877 22256776, 9000822909 ను సంప్రదించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తెల్లవారుజాము నుండి వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలకు సాయం అందించేందుకు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని సాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్లకు 0877 22256776, 9000822909 కాల్ చేయాలని తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనుల గుర్తింపు ప్రణాళిక.

## వేంపెంట గ్రామంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి



**నేటి సాక్షి:పాములపాడు అక్టోబర్ 04 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సర్పంచ్ వై.మాణిక్యమ్మ అధ్యక్షతన గ్రామ సచివాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపు - ప్రణాళిక నిర్వహణ గురించి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై మాణిక్యము మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు గ్రామాభివృద్ధికి దృష్టిలో వుంచుకొని పనులు గుర్తించాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి- ఖాజా హుస్సేన్, టెక్నికల్ అసిస్టెంట్ - పి.కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్- ఏ.చంద్రశేఖర్, వాడు వార్డు మెంబర్లు- గంటా.రమేష్, లెనిన్ బాబు, యేసేపు, గ్రామ పెద్దలు సొసైటీ చైర్మన్ జేవి. లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు-కంభం.మోహన్ గౌడ్, ఎస్.ఆది రెడ్డి, ఎం.బాలస్వామి, గంటా.మధు సుధాకర్, డి.మల్లికార్జున నాయుడు, కె.బ్రమ్మయ్య ఆచారి, ఏ.చంద్రశేఖర్ గౌడ్, అలీ భాష, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యేకి ఎన్నికల కోడ్ లేదా..?

## బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ..



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించరని బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో జరుగుతున్న బతుకమ్మ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేసి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారని అన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకరం కోడ్ అమలులో ఉన్నప్పుడు పార్టీ పరమైన ఫ్లెక్సీలు పెట్టకూడదాని తెలిసి కూడా కాంగ్రెస్ నాయకులు అధికారం ఉందికదా అని ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని అన్నారు. ఇట్టి ఫ్లెక్సీలను తొలగించాలని స్థానిక ప్రభుత్వ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. 100 సంవత్సరాల ఆర్ ఎస్ ఎస్ ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతుంటే, ఏ పార్టీ కి సంబంధం లేని ధర్మాన్ని కాపాడే దేశ భక్తి గల సంస్థ ఆర్ ఎస్ ఎస్ జెండాలు, కాషాయ జెండాలు ఉంటే ప్రభుత్వంలో ఎమ్మెల్యే స్థాయి నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తుతు ప్రభుత్వ అధికారులు వ్యవహారిస్తున్నారు,కాంగ్రెస్ పార్టీ దిగజారి పోయి ఏ రోజు హిందూ పండుగులకు రాని కొంత మంది నాయకులు, చేయని ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ పై రాష్టంలో ఉన్న వ్యతిరేకతను కాపాడుకునే పనిలో స్థానిక ఎమ్మెల్యే పదరని పాట్లు పడుతున్నాడు, అధికారులు ఎందుకు పార్టీ లకు సంబంధం లేని కాషాయం జెండాలు తొరణాలు తోలగించిన ప్రభుత్వ అధికారులు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను,మాత్రం తోలగించడానికి వెనకడుతున్నారని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఎన్నికల నిర్వహణ అధికారులు ఇట్టి ఫ్లెక్సీలను, కాంగ్రెస్ పార్టీ జెండాలను తొలగించాలని,ఎన్నికల కమిషన్ రూల్స్ ను బ్రేక్ చేసిన ప్రభుత్వ అధికారులు మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

# మనమందరం కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేద్దాం

- **ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ గా టేకూరి.రామసుబ్బమ్మ, ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య**



**నేటి సాక్షి:పాములపాడు అక్టోబర్ 04 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కేశవ రామచంద్ర ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ గా మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, పాలక సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవములో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొనడం జరిగింది మొదట ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు, టిడిపి సీనియర్ నాయకులు & నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి లకు అంతర్జాతీయ సమాజ సేవకుడు & సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి మేళ తాళాలతో, భారీ జన సందోహంతో ఘన స్వాగతం పలకడం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఎండోమెంట్ అధికారులు, మండల అధికారుల సమక్షంలో శ్రీ కేశవ రామచంద్ర ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ గా టేకూరి.రామసుబ్బమ్మ తో, పాలక సభ్యులుగా బి.లక్ష్మీదేవి, ఎం.రాములమ్మ, ఎం.నాగమణి, వై.కిరణ్ కుమార్, ఎన్.చిన్నస్వామి ఆచారి, బి.శివకుమార్, డి.లక్ష్మణ్ నాయక్, బి.రాఘవ శర్మ లతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.అనంతరం జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, నంది కొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, తదితర నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం ఎవరు కృషి చేసిన కూడా మా సహకారం తప్పక అంది స్తామన్నారు. దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాండ్ల.కృష్ణుడు గ్రామానికి ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కొరకు నెరలేని కృషి చేయడం జరిగిందన్నారు. గత 21 సంవత్స రాలుగా అతని కుమారుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు వేంపెంట గ్రామం నుండి మొదలుకొని నందికొట్కూరు,శ్రీశైలం నియోజవర్గాల్లో మరియు సింగపూర్ దేశంలో ఉన్న మన రెండు రాష్ట్రాల తెలుగు పేదల కొరకు అనేక సమాజ సేవా కార్యక్రమాలు చాలా చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు తీసుకోవడం జరిగిందని అన్నారు. మన దేశం నుండి సింగపూర్ కు ముఖ్యమంత్రిలు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఎవరు వెళ్లినా కూడా రాజకీయాలకతీతంగా, కుల మతాలకతీతంగా ఘన స్వాగతం పలికి, వారికి ఆతిథ్యం ఇస్తున్న గొప్ప సమాజ సేవకుడని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రేపు వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆసరాగా 15 వేల రూపాయలు అకౌంట్లలో వేయడం జరుగుతుందన్నారు. ఏ నాయకుడు మంచి పని చేసిన దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్లో ముందర ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కొనియాడారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన వారందరికీ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున స్వీట్లు, సమోసాలు, వాటర్ బాటిల్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్-మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, పాములపాడు మండల ఎలక్షన్ అబ్జర్వర్ షహబుద్దీన్, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, వేంపెంట సింగిల్విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, పాములపాడు ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సి.గోవిందు, మండల నాయకులు హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, బండ్లమూరి.చంద్రశేఖర్, వేంపెంట గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె.సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ- శివకుమార్, జీ.సుబ్బరావు, బొమ్మ.రాజేష్, బోనపల్లె.వినయ్, డీలర్-మధు గౌడ్, దారా.జీవన్న, దారా.ప్రసన్న, వేమారెడ్డి, బోనపల్లె.సురేష్, చిన్నస్వామి ఆచారి, ముద్దపాటి.ప్రసాద్, బోనాల.భాస్కర్, మొగిలి శ్రీను, దారా.కిరణ్, చంద్ర, రామచంద్రుడు, పెద్ద రాజయ్య, స్వాములు, నెత్తికొప్పుల.జయన్న, జంబి.శ్రీను, సుంకేసుల.వెంకటరమణ, ఏడిండ్ల.ప్రవీణ్, నాగేశ్వర్ నాయక్, ఎన్.స్వాములు, తదితర నాయకులు, కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

- **సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం లో పాల్గొన్న తాండ్ర**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** శ్రీసత్య సాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా, బాపట్ల జిల్లా కర్లపాలెం శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నల్లమోతు వారి పాలెం లో ఉచిత పశువైద్య శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉచిత పశువైద్య శిబిరాన్ని శ్రీ సత్య సాయి సేవా సమితి వారు గ్రామంలో ఏర్పాటు చేయటం సంతోష దాయకం అని అన్నారు. గ్రామంలో పశువులకు కర్లపాలెం పశు వైద్యులు డాక్టర్ తాహిర్ అన్సారీ మరియు వారి బృందం చేత పరీక్షలు చేయించడమే కాకుండా, సత్య సాయి సేవా సమితి సభ్యులు విశ్రాంత పశువైద్య నిపుణులు పున్నయ్య శాస్త్రి సహకారంతో ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసినటువంటి శ్రీ సత్య సాయి సేవా సమితి కర్లపాలెం వారికి నల్లమోతు వారి పాలెం గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియ జేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరానికి పాడి రైతులనుండి విశేష స్పందన లభించటం మంచి పరిణామం అని పలువురు అభిప్రాయ పడ్డారు. శ్రీ సత్య సాయి సేవా సమితి కార్యక్రమాలను విశేషంగా ప్రజలలోకి తీసుకెళ్తూ, సేవా కార్యక్రమాలను గ్రామాలలో పాదుక ఉత్సవాలను సైతం ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి సేవకులు మరియు బాపట్ల జిల్లా గ్రామ సేవా విభాగం ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు తో పాటు పశువైద్య శిభిరం లోనూ అదేవిదంగా గ్రామంలో జరిగిన పాదుక ఉత్సవంలోనూ పాల్గొన్న ప్రతి సాయి భక్తునికి ఎంపీటీసీ తాండ్ర అభినందనలు మరియు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాడా శ్రీనివాసరావు, జనసేన నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, సాయిని రాంబాబు, బాల శంకర్ రెడ్డి, సచివాలయ పశు శాఖ ఉద్యోగి వంశీ, దుర్గా భవాని మొదలగు వారు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో జెడ్పీటీసీ



- **రైతులకు ఎలుకల నివారణ మందు పంపిణీ**
- **పంపిణీ చేస్తున్న మండల జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం మండలంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా బ్రోమోడయోలిన్ మందు (నూకలతో మరియు నూనెతో కలిపి) పంపిణీ అన్ని గ్రామాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా నిర్వహించడం జరిగింది. కర్లపాలెం గ్రామంలో నిర్వహించబడిన కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యులు పిట్టు వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు మరియు వారి ఆధ్వర్యంలో ఈ పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ, రైతులు సామూహికంగా ఎలుకల నివారణకు పూనుకుంటేనే వాటి బెడద తగ్గుతుందని అన్నారు. రైతులు వారి విస్తీర్ణానికి తగ్గట్టు నూకలు మరియు నూనె ( ఎకరానికి 184 గ్రా నూకలు, 8 మి. లీ. నూనె చొప్పున) తెచ్చుకుంటే రైతు సేవా కేంద్రం వద్దే మందు కలిపి ఇస్తున్నామన్నారు. బ్రోమోడయోలిన్ మందు సమర్ధవంతంగా ఎలుకల నివారణకు పనిచేస్తుందని, ఇది ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ఈ మందు తిన్న ఎలుకలు 2-3 రోజుల వ్యవధిలో రక్త స్రావం జరిగి చనిపోతాయని తెలిపారు. రైతులు సామూహికంగా ఎలుకల నివారణకు పూనుకోవాలన్నారు. అలాగే ఖరీఫ్ పంట నమోదు వ్యవసాయ శాఖ ద్వారా జరుగుతుందని, రైతులు త్వరపడి వెంటనే పంట నమోదు ఈ నెల 15 వ తారీఖు లోపల చేసుకోవలసిందిగా సూచించారు. అప్పుడే పంట నష్టపరిహారం, పంటల బీమా (ప్రీమియం కట్టుకున్న రైతులకు), కనీస మద్దతు ధర మరియు సున్నా వడ్డీ పంట రుణాలు మరియు ఇతర సంక్షేమ పథకాలు వర్తిస్తాయి అని తెలిపారు. పంట నమోదు చేయించుకున్న రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ కూడా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ నెల 15 వ తారీఖు లోపల పూర్తి చేసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా పర్చూరు ADA ప్రవీణా ని బాపట్ల సబ్ డివిజన్ కు వేయగా వారు నల్లమోతువారిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
5 అక్టోబర్ 2025


# అన్ని వర్గాల ప్రజలు సంతోషం ప్రభుత్వ లక్ష్యం

- బాపట్ల జిల్లాస్థాయిలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి
- బాపట్ల జిల్లాలో 6,859 మంది లబ్ధిదారులు
- అర్హులైన లబ్ధిదారుల ముఖాలలో చిరునవ్వులు




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా,(అద్దంకి):** అన్ని వర్గాల పేద ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంతో, అధిక ఆదాయం పొందేలా జీవనం సాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. "ఆటో డ్రైవర్ల సేవలో" జిల్లాస్థాయి కార్యక్రమం అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి పట్టణం ఎస్ వి కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగింది. ముందుగా ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి గౌ.కొలుసు పార్థసారధి పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ అగ్రభాగంలో మంత్రి కొలుసు పార్థసారథి ఆటో నడుపుతుండగా జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ వెనుక భాగంలో కూర్చున్నారు. అద్దంకి బస్టాండ్ నుంచి ఎస్వీ కన్వెన్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా మంత్రి, అధికారులు, ఆటో డ్రైవర్లు తిలకించారు. బాపట్ల జిల్లాలో 6,859 మంది ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లైన లబ్ధిదారులకు రూ.10.28 కోట్ల నగదు పంపిణీ చేశారు. నగదును చెక్కు రూపంలో డ్రైవర్లకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. రహదారుల భద్రతకు సంబంధించిన బ్రోచర్ ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన మాదిరిగా పక్కాగా అమలు చేస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు. డ్రైవర్లకు నగదు పంపిణీ చేయడం సంతోషదాయకమని, ఈ సందర్భంగా డ్రైవర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీలలో మరొకటి అమలులోకి వచ్చిందన్నారు. అన్ని రంగాలకు మహిళలు రాణించాలని, మహిళ సాధికారత కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శ్రీ శక్తి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 9 కోట్ల మంది ప్రజలు ఉచితంగా బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను జయప్రదంగా నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో ప్రయాణిస్తే పోలీసుల నుంచి ఎలాంటి వేధింపులు ఉండవని చెప్పారు. ప్రభుత్వం వచ్చిస్తున్న ప్రతి రూపాయిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంతమంది పిల్లలు ఉంటే వారందరూ చదువుకోవడానికి అవకాశం కల్పిస్తూ.. తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. వారి చదువులు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇవన్నీ 2027 సంవత్సరం నాటికి క్రియా రూపం దాల్చడంతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అన్నదాత సుఖీభవ పథకాలను సమర్థంగా అమలు చేశామన్నారు. ఇప్పటివరకు 53 టన్నుల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మిగిలిన పొగాకును కొనుగోలు చేయడానికి అనుమతి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 సంవత్సరంలో పూర్తి చేస్తామని దీమా వ్యక్తం చేశారు. జల వనరుల ప్రాజెక్టులన్ని రెండేళ్లలో పూర్తికానున్నాయని చెప్పారు. యువత నైపుణ్యాలు వృద్ధి చేసుకుంటే మరిన్ని అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

### పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా అభివృద్ధి : జిల్లా కలెక్టర్

పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా అభివృద్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా సూర్యలంక బీచ్ మరింత ప్రాచుర్యం పొందిందని, పొరుగు రాష్ట్రాల నుంచి పర్యాటకులు ప్రతివారం వేల సంఖ్యలో వస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లకు మరింత ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. ఆటో డ్రైవర్లు మిగిలిపోయి ఉంటే వారందరూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిని పరిశీలించి తక్షణమే మంజూరు చేస్తామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగు తుందన్నారు వేలాది మంది మహిళలు సద్విని యోగం చేసుకుంటున్నారని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధివైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పరంధామరెడ్డి, ఆర్డీవో టి చంద్రశేఖర్, అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, డ్వామా ఏపిడి సింగయ్య, అద్దంకి ఏఎంసి చైర్మన్ వి. పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అన్నలాగా ఉంటా



- కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అన్న:జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్

**నేటి సాక్షి ,బాపట్ల జిల్లా ప్రతినిధి:** కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అన్నలాగా ఉంటామని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ వి.సీ హాల్ లో ప్రధానమంత్రి కేర్ మిషన్ వాత్సల్య పథకం క్రింద కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలతో జిల్లా కలెక్టర్ ముఖాముఖిగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆసరాగా ఉండటానికి జిల్లా కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించిందని ఆయన అన్నారు. జిల్లాకు సంబంధించి 6మంది కోవిడ్ సమయంలో తల్లి దండ్రులను కోల్పోయారని అని చెప్పారు. జిల్లాకు సంబంధించిన 6 మంది పిల్లలు తిరుపతి, తెనాలి, కర్నూలు ప్రాంతాల్లో చదువుకుంటున్నారని వారి సంక్షేమం చూడవలసిన బాధ్యత తమకు ఉన్నదని ఆయన చెప్పారు.కోవిడ్ లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల బాధ్యతలు ప్రభుత్వం తీసుకుందన్నారు. ఇకనుండి ప్రతి నెల మొదటి శనివారం కోవిడ్ లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలతో తాను మాట్లాడతానని ఆయన చెప్పారు. 6 మంది పిల్లలు మరి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇప్పించాల ని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమకు తెలియ తెలియజేయ వచ్చునని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక




- ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక : ఎమ్మెల్యే.. గిత్త. జయసూర్య..

**నేటి సాక్షి:నందికొట్కూరు అక్టోబర్ 04 :** నందికొట్కూరు పట్టణం జమ్మి చెట్టు నుండి భారీ ఆటో ర్యాలీ నిర్వహించి చామండి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు మాట్లాడుతూ: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసింది. సీఎం చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారి సారథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని దసరా కానుకగా అక్టోబర్ 4 న అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు రూ.435 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది అన్నారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంది. కూటమి ప్రభుత్వం అన్నారు ఎమ్మెల్యే కార్మికుల ప్రభుత్వమని.. కార్మికుల పక్షపాతి చంద్రబాబు అని మరోసారి నిరూపి తమైంది అన్నారు ఎమ్మెల్యే అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుటంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుంది అన్నారు ఎమ్మెల్యే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడాల్సిన పరిస్థి ఉండేవి అన్నారు ఎమ్మెల్యే గుంతల రోడ్లు, పోలీసు కేసులు ఒకవైపు... వైసీపీ నేతల బెదిరింపులు, దౌర్జన్యాల తో ఆటో డ్రైవర్లు పడరాని పాట్లు పడ్డారు. అనేక ఇబ్బందులకు గురయ్యారు అన్నారు ఎమ్మెల్యే ,పోలీసుల కేసులతో ఆటో తిప్పాలంటే భయం భయంతో డ్రైవరన్న భయపడే పరిస్థితులు ఉండేవి అన్నారు. ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు మాత్రమే అందజేస్తే... కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తోంది అన్నారు ఎమ్మెల్యే ,జగన్ రూ.260 కోట్లు ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం రూ.435 కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు ఎమ్మెల్యే ఇప్పటికే రూ.1400 కోట్లు ఖర్చు చేసి గుంతల రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేశాం అన్నారు.కూటమి ప్రభుత్వం అందజేసే రూ.15 వేల ఆర్థిక సహాయంతో డ్రైవర్లు తమ వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్, కుటుంబ అవసరాలు ఆసరాగా ఉంటుందని ప్రభుత్వం అందజేస్తోంది అన్నారు ఎమ్మెల్యే ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. వారికి ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం గౌరవ భృతి అందజేస్తుంది అన్నారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అనంతరం: 1697 మంది ఆటో డ్రైవర్ నందికొట్కూరు నియోజకవర్గం లబ్ధిదారులకు ఆర్థిక సహాయంతో 2,54,55,000 మెగా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది

# ముగిసిన సుమిత్ర భాయ్ అంత్యక్రియలు

### హాజరైన మాజీ ఎమ్మెల్సీలు అలుగుబెల్లి, చేరుపల్లి, మాజీ ఎమ్మెల్యే లు రంగన్న, భాస్కర్ రావు, విజయసింహ రెడ్డి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ అంత్యక్రియలు శనివారం ముగిసాయి. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృత దేహం ను మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లు చేరుపల్లి సీతారాములు, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పారేపల్లి శేఖర్ రావు, ఎండి సలీం, సత్తయ్య, రవి నాయక్,డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, వరలక్ష్మి, సీతారాములు, రెమీడల పరుశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, అయూబ్, ఏం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, టిడిపి నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిక



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 04 :** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత తొందరు శ్రీరామ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి సమీక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రతాప్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి పీఏసీఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి నాయకులు అశోక్ ఎల్లారెడ్డి లు పాల్గొన్నారు.

# జగదేవపూర్ జెడ్పిటిసి బరిలో పిట్టల రాజు ముదిరాజ్..?

### బి అర్ ఎస్ పార్టీ పార్టీలో క్రియాశీలక పాత్ర...!

### సర్పంచ్ గా,జిల్లా కొరివి కృష్ణ స్వామి అధ్యక్షులుగా పని చేసిన అనుభవం

### బహుజన బిడ్డ పిట్టల రాజు ముదిరాజ్ సొంతం..!




**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 04 :** బహుజన నాయకునిగా గుర్తింపు పొందిన పిట్టల రాజు ముదిరాజ్ జగదేవపూర్ జెడ్పిటిసి గా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో బీసీ నేతగా గుర్తింపును పొందిన ఆయన ఎన్నికల బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సన్నద్ధను వుతున్నారు బి అర్ ఎస్ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రాజు ముదిరాజ్ గత ఎన్నికల్లో ధర్మారం సర్పంచ్ గా గెలిచారు, అయినప్పటికి సంతోషానికి గురికాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. నేనున్నానంటూ.. ఆపన్నులకు అండగా నిలుస్తున్నారు. పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నారు...త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జగదేవపూర్ ఇచ్చేటి బి అర్ ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు... బి అర్ ఎస్ పార్టీ గెలుపును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాత్రం రాజు ముదిరాజ్ అభ్యద్రిత్వం పట్ల పార్టీ శ్రేణుల్లో,మండల ముదిరాజ్ కుటుంబాల్లో ప్రల్లో సానుకూలత వ్యక్తం అవుతుండడంతో ఆయనకు టికెట్ ఖాయమని భావన మౌతోంది. మండలంలోని బడుగు బలహీన వర్గాల ప్రుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న రాజు ముదిరాజ్ కు టికెట్ కేటాయిస్తే పార్టీ సులువుగా గెలుస్తుందని పలువురు నేతలు కూడా సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మండలంలో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల జాబితా పై ఆయన ఓ నివేదికను సైతం తెప్పించుకున్నట్లు సమాచారం.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# లండన్‌లో గుండెపోటుతో మేడిపల్లి యువకుడు మృతి

### దమ్మన్నపేటలో విషాదచాయలు - శోకసంద్రంలో తల్లిదండ్రులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేశ్ రెడ్డి కుమారుడు ఏనుగు మహేందర్ రెడ్డి (26) లండన్‌లో గుండెపోటుతో మరణించాడు. చదువు పూర్తి చేసి కొత్త జీవితాన్ని ఆరంభించాలని కలలుకన్న సమయంలోనే ఈ అకాల మరణం తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను కన్నీరమునిగజేసింది.

**పిజి పూర్తి - వర్క్‌వీసా కూడా సాధించాడు :** రెండు సంవత్సరాల క్రితం లండన్‌లో పిజి చదవడానికి వెళ్లిన మహేందర్ రెడ్డి ఇటీవలే తన చదువును పూర్తి చేశాడు. ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురుచూస్తుండగా వర్క్ వీసా కూడా మంజూరైంది. కొత్త ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి, జీవితంలో కొత్త అడుగులు వేయబోతున్న సందర్భంలోనే మహేందర్ రెడ్డి రూమ్‌లో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు.ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది సహచరులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి గుండెపోటుతో మరణించాడని నిర్ధారించారు. ఆ వార్త విన్న తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో ఆ దుర్ఘటన వార్త చేరగానే అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు.

**దమ్మన్నపేటలో విషాదం :** గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ప్రజలు ఇంటి వద్దకు తరలివచ్చి కుటుంబానికి ధైర్యం చెప్పడానికి ప్రయత్నించారు. పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. మహేందర్ రెడ్డి మరణం దమ్మన్నపేటతో పాటు మొత్తం మండలానికే తీరని లోటు అని వేదన వ్యక్తం చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత విగ్రహాల ఊరేగింపు



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 4 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత విగ్రహాలను పూజల అనంతరం శనివారం భక్తుల ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మీద గ్రామాలకు చెందిన భక్తులు భజన కార్యక్రమాలు, ర్యాలీ, బొడ్డెమ్మలు కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విగ్రహాలను నిమర్జనానికి తరలించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్లలో జువ్వడి రత్నాకర్ రావు 98వ జయంతి వేడుకలు



**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ప్రజాసేవకుడు, దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు 98వ జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు అన్నప్రసాదం వితరణ చేపట్టి ఆయన సేవా స్ఫూర్తిని మరొకసారి గుర్తుచేశారు.

**విగ్రహానికి పూలమాలలు - జోహార్ నినాదాలు :** కోరుట్ల వెటర్నరీ యూనివర్సిటీ వద్ద రత్నాకర్ రావు విగ్రహం వద్ద జువ్వాడి కృష్ణారావు నేతృత్వంలో నివాళులు అర్పించారు. పూలదండలు, పూలగుచ్ఛాలు సమర్పిస్తూ 'జోహార్ రత్నాకర్ రావు జోహార్' నినాదాలు ప్రాంగణాన్ని మార్మోగించాయి. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు స్మరణాంజలి ఘటించారు.

**మున్సిపల్ కార్మికులకు అన్నప్రసాద వితరణ :** విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మున్సిపల్ కార్మికులకు అన్నప్రసాదం వితరణ జరిగింది. రత్నాకర్ రావు జీవితంలో ఎప్పుడూ పేదలే మొదటి స్థానంలో ఉండేవారని, ఆయన చూపిన దారిలోనే నేడు పేదలతో కలసి అన్నం పంచుకోవడం ద్వారా ఆ సేవా విలువలను నిలబెట్టుకోవాలని జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు.

**ప్రజాసేవకు అంకితం రత్నాకర్ రావు రాజకీయ జీవితం :** జువ్వాడి రత్నాకర్ రావు స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజాసేవలోకి అడుగుపెట్టారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, విద్య –వైద్య రంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయి. సాధారణ ప్రజలతో కలసి ఉండి సమస్యలు పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధత నేటికీ గుర్తుండిపోయేలా చేస్తోంది.జయంతి కార్యక్రమానికి హాజరైన ప్రజలు మాట్లాడుతూ రత్నాకర్ రావు కోరుట్ల నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో శాశ్వత ముద్ర వేశారు. ఆయన చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు మాకు ఎప్పటికీ ఆదర్శం' అని అన్నారు.'ఇలాంటి నేతలు మళ్లీ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం' అని గ్రామ–స్తులు భావోద్వేగంతో పేర్కొన్నారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ

### గంగమ్మ ఒడికి గౌరమ్మ..

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరు





**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నిద్రపో గౌరమ్మ నిద్ర నిద్రపోవమ్మా. నిద్రకు నరేండ్లు, నీకు వెయ్యేండ్లు. నినుగన్న తల్లికి నిండు నూరేళ్లు.. వెళ్లి రావమ్మా మళ్లీ రావమ్మా' అంటూ బతుకమ్మ అంటూ మహిళలు వీడ్కోలు పలికారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. నుతన దుస్తులను ధరించి ప్రధాన కూడలి వద్ద బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. కలవారి కోడలు ఉయ్యాలో... గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో, అంటూ ఆడిపాడారు యువతులు, మహిళలు, చిన్నారులు దాండియా, కోలాటాలు ఆడారు. ఆనంతరం గ్రామ శివారుల్లోని బతుకమ్మ కుంట ఎల్లయ్యకుంట చెరువులలో నిమజ్జనం లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

**సొంతూరులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తమ సొంత గ్రామంలో ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గ్రామస్తులతో ముచ్చటిస్తూ సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని గ్రామంలోని యువకులతో కలసి నృత్యాలు చేశారు. సద్దుల బతుకమ్మ అనేది తెలంగాణ సాంస్కృతిక సంపదను ప్రతిబించించే పండుగ అని, ఈ వేడుకలు గ్రామీణులకు ముఖ్యంగా మహిళలకు సంతోషాన్ని అందించే పండగ అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణలోని ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపుతుందని, పూల జాతరతో మహిళలు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మను అలంకరించడం ద్వారా కుటుంబ సమైక్యతను, సాంప్రదాయ విలువలను నిలబెట్టుకుంటారని ఆది శ్రీనివాస్ అభినందించారు.









# మోసపూరిత హామీలతో అధికారంలోకి వొచ్చారు



- స్థానిక ఎన్నికల్లో మన సత్తా చాటాలి
- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మిర్యాలగూడ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా, ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు. ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన పార్టీ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు. మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందు కొచ్చిందని, ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముం దుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. ఈ కార్యక్రమములో తిప్పన విజయ సింహారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులు, వెంకటరమణ చౌదరి పేలపోలు తిరుపతమ్మ, అమరావతి సైదులు, నరసింహారెడ్డి, బిక్షం, లలిత, రవీందర్, శంకర్ నాయక్, సైదా నాయక్ సైదా నాయక్ సూర్య నాయక్ వెంకట్రాం, మాంజా నాయక్ రమణ ధర్మానాయక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, పులి జగదీష్, మాజీ ఎంపీటీసీలు మరియు మాజీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మరియు ఉపసర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు